

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర :60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.125	200	230
సూర్యాపేట	రూ.131	182	212
నల్లగొండ	రూ.140	194	220

ఉష్ణోగ్రత గరిష్ఠం 33.5 । కనిష్ఠం 19.2

కన్నుల పండువగా ఎదుర్కోలు

సింహవాహనంపై లక్ష్మీనృసింహుడు ▸ పాతగుట్టలో వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక అలంకారంలో ఉత్సవమూర్తులు

యాదగిరిగుట్ట దేవస్థానం అనుబంధ ఆలయం పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. జగద్రక్షకుడు నారసింహుడు, జగన్మాత లక్ష్మీ అమ్మవారిని పరిణయమాడేందుకు ఎదుర్కోలు పర్వాలు ఆదివారం కన్నుల పండువగా సాగాయి. వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ పెళ్లి కుదుర్చుకునే ఒప్పందాన్ని, స్వామి అమ్మవారి పెళ్లి ముహూర్తాన్ని వేద పండితులు నిర్ణయించారు. స్వామి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం వేద పారాయణాలు, మూలమంత్ర, మూర్తి మంత్ర, అనుష్ఠానంతో యోగానంద లక్ష్మీనారసింహుడిగా అలంకరించి సింహవాహనంపై తిరువీధుల్లో ఊరేగించారు.

- (ఆంధ్రజ్యోతి-భువనగిరి అర్బన్)



7



యాదగిరిగుట్టలో ఎదుర్కోలు నిర్వహిస్తున్న అర్చకులు

కౌన్ బనేగా.. ఎమ్మెల్సీ?



శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానాన్ని దక్కించుకునేందుకు ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి యూటీఎఫ్ మద్దతుతో మరోసారి బరిలో దిగితే, పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి టీపీఆర్టీయూ మద్దతుతో పోటీ చేస్తున్నారు. పీఆర్టీయూటీఎస్ మద్దతుతో పింగళి శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా పులి నరోత్తమ్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవగా, విశ్రాంత డీఈవో చంద్రమోహన్ మరో 13 మంది స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

- ▸ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఉపాధ్యాయ సంఘాలు
- ▸ మరోసారి గెలవాలనే లక్ష్యంతో యూటీఎఫ్
- ▸ పూర్వవైభవం కోసం పీఆర్టీయూ
- ▸ బోణీ కొట్టాలని బీజేపీ ప్రయత్నం

నామినేషన్ల దాఖలు గడువు నేటితో ముగియనుంది. ఇంకా కొందరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేసే అవకాశం ఉంది. కీలక నేతలే పోటీలో ఉండటం, వీరంతా గెలుపుకోసం పోటాపోటీ వ్యూహాలు అమలు చేస్తుండటంతో ఎన్నిక ఆసక్తికరంగా మారింది.

శ్రమిస్తున్న అభ్యర్థులు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపుకోసం సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీపీఆర్టీయూ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి నరోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రధానంగా ఈ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన హైస్కూల్ ఉపాధ్యాయులతోపాటు, జూనియర్ లెక్చరర్లు, ఆశ్రమ, గురుకుల, కేజీబీవీ, ఆశ్రమ, భాషా పండిట్, వ్యాయామ ఉపాధ్యాయ, ఎయిడెడ్ స్కూళ్లల్లో పనిచేసే ఉపాధ్యాయుల మద్దతు సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉపాధ్యాయరంగ సమస్యలపై తాము ఇప్పటికే చేసిన పోరాటాలు, ఉద్యమాలు, సాధించిన విజయాలు, భవిష్యత్ కార్యాచరణ వివరిస్తూ కరపత్రాలు పంచుతున్నారు. క్షేత్రస్థాయి సంఘాలసభ్యులతో సమావేశాలు నిర్వహిస్తూ ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో విస్తృతస్థాయిలో పోస్టులు పెడుతూ ప్రచారం సాగిస్తున్నారు.

జిల్లాల వారీగా ఓటర్లు, పోలింగ్ స్టేషన్లు ఇలా..

ఉమ్మడి ఖమ్మం-వరంగల్-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 12జిల్లాల్లో 24,905 మంది ఉపాధ్యాయ ఓటర్లున్నారు. అయితే సోమవారం తుది జాబితా వెల్లడికానుంది. దీంతో కొన్ని ఓట్ల సంఖ్య పెరగనుంది. అత్యధికంగా హన్మకొండ జిల్లాలో 5,098 ఓట్లు ఉండగా రెండో స్థానంలో నల్లగొండ జిల్లాలో 4483 ఓట్లున్నాయి. మూడో స్థానంలో 3,955 ఓట్లతో ఖమ్మం జిల్లా ఉంది. అత్యంత తక్కువగా ఉన్న ఓట్లు సిద్దిపేట కేవలం 163 మాత్రమే ఓట్లు ఉన్నాయి.

ఇంకా రాని కాంగ్రెస్ నిర్ణయం

ఎమ్మెల్సీ ఎన్నికలో ఇప్పటివరకు బీజేపీ మాత్రమే తన అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. పీసీసీ అధికార

- మిగతా 7వ పేజీలో.

జిల్లా	పోలింగ్ బూత్‌లు	ఓటర్లు
సిద్దిపేట	4	163
జనగామ	12	221
హన్మకొండ	15	5098
వరంగల్	13	2225
మహబూబాబాద్	16	1618
భూపాలపల్లి	7	323
ములుగు	9	612
భద్రాద్రి	23	1949
ఖమ్మం	24	3955
యాదాద్రి	17	921
సూర్యాపేట	23	2637
నల్లగొండ	37	4483
మొత్తం	200	24905

నేటితో ముగియనున్న గడువు

నల్లగొండ- ఖమ్మం- వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్లు వేసేందుకు నేటి(సోమవారం)తో గడువు ముగియనుంది. ఈ స్థానానికి ఇప్పటికే 13మంది అభ్యర్థులు 19 నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం పీఆర్టీయూ బలపర్చిన శ్రీపాల్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి నరోత్తమ్‌రెడ్డి ర్యాలీలు నిర్వహించి నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. వీరితోపాటు సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, పీసీసీ అధికారిక ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు.

బీజేపీలో పార్టీ జిల్లా అధ్యక్షుడి నియామకంపై దుమారం కొనసాగుతోంది. పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఎన్నికపై అధిష్ఠానం పునఃసమీక్షించాలనే డిమాండ్‌తో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ అధిష్ఠానమే నిర్ణయించిన నిబంధనలను తుంగలో తొక్కి వర్షిత్‌కి రెండోసారి అధ్యక్ష పదవి ఎలా ఇస్తారని అసమ్మతివర్గనాయకులు నిలదీస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ)



కాషాయ పార్టీలో అసమ్మతి రగడ

- ▸ జిల్లా అధ్యక్షుడి నియామకంపై ఆగని నిరసనలు
- ▸ వర్షిత్ నియామకంపై పునఃసమీక్షించే వరకూ ఆందోళనలుంటాయని హెచ్చరిక

ఈ నెలలో జరిగే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పార్టీ అధిష్టాన ముఖ్యులంతా సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూ తలమునకలై ఉంటే మరోవైపున జిల్లా అధ్యక్షుడి నియామకంపై అసంతృప్తివర్గం నిరసన కార్యక్రమాలు ఉధృతం చేసింది. ఆదివారం నల్లగొండలో ఎమ్మెల్సీ ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై నిర్వహించిన వర్క్‌షాప్‌నకు కేంద్రమంత్రి బండి సంజయ్ హాజరైన సందర్భంలో పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట అసమ్మతినాయకులు నల్లకండువాలు, ప్లకార్డులతో బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం పార్టీలో అంతర్గతంగా చర్చనీయాంశంగా మారింది.

వర్షిత్‌రెడ్డి నియామకంపై..

బీజేపీ అధిష్ఠానం స్పష్టంగా విధించిన సంస్థాగత నిబంధనలకు విరుద్ధంగా రెండు పర్యాయాలు నాగం వర్షిత్‌రెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా నియమించడంపై పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఏడాది క్రితం పార్టీలో...

- మిగతా 8వ పేజీలో...

నాగం వర్షిత్‌రెడ్డి నియామకాన్ని పునఃసమీక్షించాలి

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారు ప్రసాద్

కేంద్ర మంత్రి సంజయ్ ఉన్న సమయంలోనే నిరసన



బీజేపీ కార్యాలయంలో వర్షిత్‌రెడ్డికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బండారు ప్రసాద్, నాయకులు

నల్లగొండ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నాగం వర్షిత్‌రెడ్డి నియామకాన్ని పునఃసమీక్షించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారు ప్రసాద్ డిమాండ్‌చేశారు. ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ హాజరైన సమయంలో వర్షిత్‌రెడ్డి నియామకాన్ని నిరసిస్తూ ప్లకార్డులు, నల్ల కండువాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడి ఎంపిక విషయంలో జాతీయ పార్టీ సూచించిన నియమ నిబంధనలను తుంగలో తొక్కారన్నారు. కొంతమంది జిల్లా నాయకులు హైదరాబాద్‌లో లాబీయింగ్ చేసి ఈ నియామకాన్ని దొడ్డిదారిన జరిగేలా చూశారన్నారు. జిల్లా అధ్యక్షుడికి వయో పరిమితి ఉందా? లేదా? అని ప్రశ్నించారు. జిల్లాకు రెండుసార్లు అధ్యక్షుడిగా నియమితులైన వర్షిత్ రెడ్డికి పార్టీలో బూత్‌స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఏదైనా పదవిలో పనిచేసిన అనుభవం ఉందా? అని ప్రశ్నించారు. ఎలాంటి అనుభవంలేని వ్యక్తిని రెండుసార్లు జిల్లా అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారన్నారు. అధ్యక్ష పదవికి ఎన్నికైన వ్యక్తికి 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలని, రెండుసార్లు క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. జిల్లాలో పార్టీని భక్షిస్తారా లేక రక్షిస్తారో? నిర్ణయించుకోవాలన్నారు. వర్షిత్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలతో జిల్లాలో పార్టీకి నష్టం వాటిల్లుతోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పోతెపాక సాంబయ్య, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, రావిరాల వెంకటేష్, దాసరి సాయి, వంగూరి రాఖీ, పెరిక మణికుమార్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అభ్యర్థులు కరువు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



జిల్లాకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

నల్లగొండ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని, బీఆర్ఎస్ పోటీలో లేకుండా పోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వచ్చే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకైన నరోత్తమ్‌రెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటువేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థులు గెలవబోతున్నారని తెలిపారు. ఏ ఒక్క హామీని నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వృథా అన్నారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఢిల్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయని ఆరోపించారు. ఓట్ల కోసం వస్తే ఇచ్చి న హామీలు ఏమయ్యాయి అని నిలదీయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని, ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయని ఆరోపించారు. రెండు పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే బీఆర్ఎస్ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. 2023 మార్చిలో రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని, నిరుద్యోగ భృతి రూ.4వేలు ఇస్తామని చెప్పి 14 నెలలు అయిందని, అయినా ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. తొలి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రతీ మహిళకు స్కూటీ ఇస్తామని చెప్పారని, విద్యార్థులకు రూ.5లక్షల భరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆఖరికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్ము ఇవ్వకుండా నెలల తరబడి తిప్పుతున్నారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గొంగిడి మనోహర్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, కంకణాల నివేదిత రెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి పాల్గొన్నారు.

24 పేజీల బుక్‌లెట్.. సీక్రెట్ కోడ్

● పదో తరగతి పరీక్షల నిర్వహణలో మార్పులు తెచ్చిన విద్యాశాఖ



భువనగిరి టౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల నిర్వహణలో సమూల మార్పులకు విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నూతన సంస్కరణలు కఠినంగా అమలైతే పరీక్షా పత్రాల లీకేజీ సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుంది. అలాగే పరీక్ష మధ్యలో అదనపు సమాధానపత్రం అడిగే ఇబ్బంది విద్యార్థులకు తప్పనుంది. అలాగే ఈ సంవత్సరంనుంచే గ్రేడింగ్ బదులు మార్కులు అమల్లోకి రానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి వార్షిక పరీక్షలకు ఉమ్మడి జిల్లా నుంచి 44,530 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

పకడ్బందీ చర్యలు

ప్రశ్నాపత్రాల లీకేజీ విద్యార్థులకు, ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోంది. రాష్ట్రంలోని ఏ మారుమూల ప్రాంతంలో ప్రశ్నపత్రం లీకేజీ అయినా క్షణాల్లో సోషల్ మీడియా ద్వారా రాష్ట్రమంతటా వైరల్ అవుతోంది. దీంతో పరీక్షల నిర్వహణ అప్రతిష్టపాలవుతూ ప్రశ్నాపత్రం లీకైన పరీక్షలు వాయిదా వేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. అంతిమంగా పరీక్షలకోసం కష్టపడి చదివిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీ నియంత్రణకు విద్యాశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. ప్రశ్నాపత్రం లీకేజీ జరిగితే ఎక్కడి నుంచి జరిగింది. తెలుసుకునేలా ప్రశ్నాపత్రాలపై సీక్రెట్ సెక్యూరిటీ కోడ్ ముద్రించనున్నారు. ప్రశ్నాపత్రాన్ని జీరాక్స్ తీసినప్పటికీ, సోషల్ మీడియాలో వైరల్ అయినా ప్రశ్నాపత్రంలో ఉండే సీక్రెట్ కోడ్‌ను స్కాన్ చేసిన...

- మిగతా 7 వ పేజీలో...



కాషాయధ్వజాన్ని ఊపి గ్రామోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఈవో సిరికొండ నవీన్‌కుమార్

6

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం

గ్రామోత్సవంతో ముగిసిన వేడుకలు

ఆధ్యాత్మిక సంద్రంలో ఓలలాడించిన నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. గ్రామోత్సవంతో ఆదివారం వేడుకలు ముగిశాయి. పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో గజవాహనంపై ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి అమ్మవారి ఆలయం నుంచి ఎల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

ఒకే ప్రాంతం.. ఒకే తీరు చోరీ

- ● రెండేళ్లకోసారి బస్సులో నుంచి నగదు బ్యాగులు మాయం
- ● నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి శివారు పూజిత హోటల్ వద్ద ఘటన

6

ఏడేళ్లుగా పూర్తికాని ఫిట్‌నెస్ సెంటర్

● ఆటోమేటివ్ ఫిట్‌నెస్ సెంటర్‌కు ఆది నుంచి అవాంతరాలే

● మొదట కోర్టు కేసుతో, ఆ తర్వాత నిధుల లేమితో ఆలస్యం

మోటారు వాహనాల చట్టం ప్రకారం కొనుగోలు చేసి రెండేళ్లు దాటిన ప్రతీ రవాణా వాహనానికి సామర్థ్య ధ్రువీకరణపత్రం(ఫిట్‌నెస్ సర్టిఫికెట్) పొందాలి. లేకుంటే ఆ వాహనాలను వినియోగించడానికి అనుమతించరు. అయితే కాలం చెల్లిన వాహనాలు రోడ్డెక్కడంతో రహదారులపై అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని ఓ సర్వేలో తేలింది. ఆయా వాహనాలకు కూడా ఫిట్‌నెస్ ఉన్నట్లు ధ్రువీకరణపత్రాలు జారీ అవుతున్నాయని ప్రభుత్వం భావించింది. ఈ జారీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టేందుకు విదేశీ తరహాలో కంప్యూటర్ పరిజ్ఞానంతో సామర్థ్య ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు ఆటోమేటివ్ ఫిట్‌నెస్ కేంద్రాలను తీసుకొచ్చింది. అయితే ఆ కేంద్ర నిర్మాణ పనులను పూర్తి చేయడానికి మాత్రం ఏడేళ్లు దాటుతోంది.

(ఆంధ్రజ్యోతి-చౌటుప్పల్)

యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద నిర్మిస్తున్న ఆటోమేటివ్ ఫిట్‌నెస్ కేంద్రానికి ఆది నుంచి అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఫిట్‌నెస్ కేంద్రం ఏర్పాటుకు మండలంలోని మల్కాపురంలో సర్వేనెంబర్ 486లో ప్రభుత్వం 8.12 ఎకరాల భూమిని కేటాయించింది. దీంతో ఫిట్‌నెస్ కేంద్ర నిర్మాణ పనులకు 2017 జూన్ 10న అప్పటి మంత్రులు మహేందర్‌రెడ్డి, గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఏడాదిలో పూర్తిచేసి వినియోగంలోకి తెస్తామని అప్పట్లో వారు హామీ ఇచ్చారు. శంకుస్థాపన చేసి ఏడేళ్లు పూర్తయినా కేంద్రం పనులు పూర్తికాలేదు. నేటికీ నడుస్తూనేఉన్నాయి. శంకుస్థాపన కాక ముందు నుంచే సమీపంలోని క్రషర్ మిల్లు నిర్వాహకులు పనులు జరగకుండా కోర్టుకు వెళ్లారు. దీంతో కూడా పనులకు కొంత ఆటంకం ఏర్పడింది. కోర్టు కేసులు ఇటీవలే పరిష్కారం అయ్యాయి. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు విడుదల కాకపోవడం కూడా మరో కారణంగా తెలుస్తోంది.



వాహన పరీక్షలు నిర్వహించే ఫిట్‌నెస్ కేంద్రం షెడ్

చేపట్టాల్సిన పనులు ఎక్కువే

ఫిట్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.14.40 కోట్లు మంజూరుచేసింది. ఆ నిధులతో నిర్మాణ పనులను చేపట్టారు. ఈ సెంటర్ నిర్మాణ బాధ్యతను ఆర్‌అండ్‌బీ శాఖకు ప్రభుత్వం అప్పగించింది. ఇప్పటివరకు షెడ్డు నిర్మాణం, కార్యాలయ భవనం, ప్రహరీ, సెక్యూరిటీ ఆఫీసు నిర్మించారు. షెడ్డు లోపల రాంప్‌లు, రోడ్లు, విద్యుత్, ఆన్‌లైన్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. అంతేకాకుండా వర్షాల సమయంలో సమీప గుట్టల నుంచి వర్షపు నీరు రాకుండా నివారణ చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో కంప్యూటర్ ద్వారా వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. ఆయా రాష్ట్రాల కన్నా ముందే ఫిట్‌నెస్ సెంటర్ రాష్ట్రానికి మంజూరైనా పనుల్లో మాత్రం పూర్తికాలేదు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలోని వాహనాలకు ఇక్కడ సామర్థ్య ధ్రువీకరణ పత్రాలను అందజేయనున్నారు. పూణెలోని ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అనే సంస్థ రెండేళ్లపాటు వాహనాల తనిఖీలను చేపట్టనుంది.



పూర్తయిన ఫిట్‌నెస్ సెంటర్ కార్యాలయ భవనం

● త్వరలో పనులు పూర్తి

ఫిట్‌నెస్ సెంటర్ పనులు ఎక్కువ శాతం పూర్తి కావచ్చాయి. ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయి. పనులను ఆర్ అండ్‌బీ శాఖ పర్యవేక్షిస్తోంది. పనులు పూర్తి కావడానికి మరికొన్ని నిధులు కావాల్సి ఉంది. ఇందుకోసం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం. నిధులు విడుదల కాగానే పనులను పూర్తిచేస్తాం. ఆ వెంటనే యంత్రాలను బిగించి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొస్తాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేంద్రం పరిసర ప్రాంతాలకు చెందిన కొన్ని వాహనాలను ఫిట్‌నెస్ కేంద్రం ఆవరణలోనే పరిశీలించి ధ్రువపత్రాలు జారీ చేస్తున్నాం.

సాయికృష్ణ, జిల్లా రవాణాశాఖ అధికారి, యాదాద్రి భువనగిరి

రఘునాథ్‌పూర్ కడలుంగీలకు
అంతర్జాతీయ ఖ్యాతి

● ఈస్ట్‌ఆఫ్రికా, గల్ఫ్ దేశాలకు ఎగుమతి ● నెలకు 30 వేల కడలుంగీలు విదేశాలకు..

(ఆంధ్రజ్యోతి-రాజాపేట)

రాష్ట్రంలోనే కడలుంగీల తయారీ ఏకైక కేంద్రం యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని రఘునాథ్‌పూర్. ఈ గ్రామంలో తయారయ్యే లుంగీలు అంతర్జాతీయ ఖ్యాతిని పొందుతున్నాయి. దీంతో పాటు విదేశీ మారకాన్ని తెచ్చిపెడుతున్నాయి. గ్రామంలో సుమారు 500కు పైగా మరమగ్గాలు ఉన్నాయి. కడలుంగీలతో గ్రామస్థులు ఉపాధి పొందుతున్నారు. నెలకు 30 వేల కడలుంగీలను ఈస్ట్‌ఆఫ్రికా దేశాలకు, గల్ఫ్ దేశాలకు సరఫరా చేస్తున్నారు. కడలుంగీలను విదేశాల్లో వివిధ రకాల దుస్తులుగా తయారుచేసి వినియోగిస్తున్నారు. విదేశీమారకం తెచ్చిపెడుతున్న కడలుంగీల తయారీ పరిశ్రమకు ఉచిత విద్యుత్ అందించాలని కోరుతున్నారు.







ఉచిత విద్యుత్ అందించాలి

పవర్‌లూమ్స్‌కు ఉచితవిద్యుత్ అందించాలి. కడలుంగీలకు మార్కెటింగ్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నా. రోజురోజుకు పవర్‌లూమ్స్ తగ్గిపోతున్నాయి. ప్రభుత్వం పవర్‌లూమ్ పరిశ్రమను ఆదుకోవాలి.

కటికం వెంకటేశం, కడలుంగీల తయారుదారు, రఘునాథ్‌పూర్

ఎట్టకేలకు మృత దేహం లభ్యం

● చెరువులో దూకిన వ్యక్తి ● ఐదురోజులుగా ఎస్టీఆర్ఎఫ్, ఫైర్‌సిబ్బంది గాలింపు



గాలింపు చేపడుతున్న ఎస్టీఆర్ఎఫ్ సిబ్బంది

బీబీనగర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ చెరువులో ఎట్టకేలకు మృతదేహం లభ్యమైంది. రంగారెడ్డి జిల్లా శాసనగర్ మండలం లింగారెడ్డిగూడెంకు చెందిన షాబాద్ చంద్రయ్య(55) ఐదు రోజుల కిందట చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి వస్తువులు చెరువు వద్ద లభించడంతో అప్పటి నుంచి చెరువులో గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు ఆదివారం ఫైర్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందికి చంద్రయ్య మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శాసననగర్ లింగారెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన షాబాద్ చంద్రయ్య(55) మూడు దశాబ్దాల కిందట మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిర్జాదిగూడకు వలస వెళ్లి డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తూ అక్కడే స్థిరపడ్డాడు. అతడికి భార్య లక్ష్మితో పాటు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కాగా కిడ్నీ సంబంధిత వ్యాధితో రెండేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ప్రతి రోజూ డయాలసిస్ చేసుకోవాల్సిన పరిస్థితికి ఆరోగ్యం క్షీణించింది. దీంతో తీవ్ర మనోవేదనకు గురై జీవితంపై విరక్తి చెందారు. కుటుంబసభ్యులకు భారం కాకూడదని భావించి ఈ నెల 5న డయాలసిస్ కోసం కుమారుడి బైక్‌పై ఘట్కేసర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడు. డయాలసిస్ అయ్యేలోగా వస్తానని చెప్పి కుమారుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. పేపర్‌పై మొబైల్ నెంబర్ రాసి ఇచ్చి రూ.500 చేతిలో పెట్టి వెళ్లిపోయాడు. కాగా చంద్రయ్య కుమారుడికి ఫోన్ చేయకుండా తన వద్ద ఉన్న రూ.500తో నేరుగా బీబీనగర్‌కు వచ్చి చెరువు కట్టపైకి చేరుకున్నాడు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు చెరువు ఒడ్డుపైన కూర్చున్నారు. స్థానికులు కూడా చంద్రయ్యను గమనించారు. అయితే సాయంత్రం కావస్తున్నా చంద్రయ్య ఇంటికి రాకపోవడం, కుమారుడికి ఫోన్ చేయకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అన్నిచోట్లా వెతికారు. అదే సమయంలో బీబీనగర్ చెరువు కట్టపై తచ్చాడుతూ కనిపించిన వ్యక్తి కనిపించకపోగా చెరువు కట్టపై సంచి, కొన్ని దుస్తులు, చెప్పులు ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో చెరువు కట్టపైకి చేరుకున్న పోలీసులు సంచిలో కాగితంపై రాసి ఉన్న మొబైల్ నెంబర్‌కు ఫోన్ చేయగా చంద్రయ్య కుమారుడు మాట్లాడారు. అప్పటికే తన తండ్రి తప్పిపోయాడని వెతుకుతున్నట్లు పోలీసులకు తెలిపారు. చెరువుకట్టపై ఉన్న వస్తువులు చంద్రయ్యవేనని కుటుంబ సభ్యులు గుర్తించారు. దీంతో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావించారు. దాంతో ఫైర్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని రప్పించి గురువారం నుంచి చెరువులో గాలింపు చేపట్టారు. ఐదు రోజుల తర్వాత ఆదివారం ఉదయం చంద్రయ్య మృతదేహం లభ్యమైంది. ఈ సంఘటనపై మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండురోజులుగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రతిరోజూ వ్యాయామం చేసి ఆరోగ్యంగా ఉండాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఇలాంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి, మాజీ జడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, గుత్తా శ్రీధర్‌రెడ్డి, ముద్దంగుల నర్సింహ, వీరమళ్ల వెంకటేష్‌గౌడ్, మానుపాటి సతీష్‌కుమార్, దోనూరి జైపాల్‌రెడ్డి, రమణారెడ్డి, అక్బర్ అలీ, శంకర్‌రెడ్డి, చిలుకరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో పోలీసుల నాకాబందీ



భువనగిరిలో నాకాబందీలో పాల్గొన్న పోలీసు సిబ్బంది

● 36 వాహనాలు సీజ్

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరంచేశారు. శనివారం రాత్రి భువనగిరిలో నిర్వహించిన పోలీసులు నాకాబందీలో 36 వాహనాలను సీజ్‌చేశారు. పట్టణ శివారు ప్రాంతాలు, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పికెటింగ్‌లు ఏర్పాటుచేసి వాహనాలను తనిఖీ చేసి అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కౌన్సిలింగ్ చేసి హెచ్చరించారు. ఈ సందర్భంగా 32 ద్విచక్రవాహనాలు, మూడు ఆటోలు, ఒక కారు సీజ్ చేశారు. ఏసీపీ కె రాహుల్‌రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ కె.సురేష్‌కుమార్, ఎస్ఐలు లక్ష్మీనారాయణ, అరుణ్‌కుమార్, కుమారస్వామి, తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆదివారంరాత్రి పట్టణ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్ నేతృత్వంలో బెల్ట్‌షాపులపై ఆకస్మిక దాడులుచేశారు. రెండు బెల్ట్ షాపుల్లో అక్రమంగా విక్రయిస్తున్న 14 బీర్లు, 25 క్వార్టర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేశారు.

గ్రామోత్సవంతో ముగిసిన చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): వారం రోజుల పాటు భక్తులను ఆధ్యాత్మిక సంద్రంలో ఓలలాడించిన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నిర్వహించిన గ్రామోత్సవంతో ముగిసాయి. పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో గజవాహనంపై ఉత్సవమూర్తులను ఆశీనులను చేశారు. ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, సహార్చకులు సతీశ్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ, సురేశ్‌శర్మ, రాంబాబుశర్మ మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ గుట్ట కింద పార్వతీఅమ్మవారి ఆలయం నుంచి ఎల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు పుర వీధుల్లో స్వామి అమ్మవార్ల ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. దేవస్థాన ఈవో సిరికొండ నవీన్‌కుమార్ కాషాయ ధ్వజాన్ని ఊపి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మహిళల కోలాటాలు, భక్తజనుల భజనల నడుమ గజవాహన సేవతో శోభాయాత్ర అద్వితీయంగా జరిగింది. మహిళలు మంగళహారతులు ఇచ్చి దర్శించుకున్నారు. కార్యక్రమంలో దేవస్థాన ఈవో సిరికొండ నవీన్ కుమార్, పర్యవేక్షకుడు తిరుపతిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, నర్సిరెడ్డి, కిరణ్, వంశీ, రాజయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



గ్రామోత్సవంలో పాల్గొన్న దేవస్థాన సిబ్బంది

ఒకే ప్రాంతం.. ఒకే తీరు చోరీ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఒకే ప్రాంతంలో ఒకే తరహా చోరీలు సినీఫక్కీలో జరుగుతున్నాయి. ఈ ఘటనల్లో చోరీకి పాల్పడిన నిందితులు చాకచక్యంగా తప్పించుకుంటూ పోలీసులకు సవాలుగా మారుతున్నారు. దొంగలు సరాసరి నగదు డబ్బులున్న బస్సులోని సీటు వద్దకే వెళ్లి సినీ ఫక్కీలో తస్కరిస్తున్నారు. పక్కా పథకం ప్రకారమే ఈ ఘటనలు చోటుచేసుకుంటున్నాయనుకోవడానికి జరిగిన తీరు అద్దంపడుతోంది.

ఆ హోటల్ వద్దే ఎందుకు?

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి శివారులో పూజిత హోటల్ ఉంది. చెన్నై నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రైవేటు, ఆర్టీసీ బస్సులు తెల్లవారుజామున సరిగ్గా ఈ హోటల్ వద్దకు చేరుకుంటాయి. ఈ హోటల్ యజమాని సదరు ట్రావెల్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు బస్సులు ఇక్కడే ఆపుతుండటంతో కాలకృత్యాలు తీర్చుకోవడం, అల్పాహారం చేయడం కోసం ప్రయాణికులు ఇక్కడ దిగుతుంటారు. దీంతో ఇక్కడ చోరీ సంఘటనలు పునరావృతమవుతున్నాయి.

తాజాగా రూ.25లక్షలు

ఆదివారం తెల్లవారుజామున పూజిత హోటల్ వద్ద బస్సులో రూ.25లక్షల నగదు ఉన్న బ్యాగు మాయమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్లకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వెంకటేశ్ రూ.25 లక్షల నగదు ఉన్న బ్యాగుతో చెన్నై నుంచి హైదరాబాద్‌కు శామ సర్దార్ అనే ప్రైవేట్ ట్రావెల్స్‌లో శనివారం రాత్రి బయలుదేరాడు. బస్సు ఆదివారం ఉదయం నార్కట్‌పల్లి మండలకేంద్రం శివారులోని పూజిత హోటల్ వద్ద సుమారు 9.30గంల ప్రాంతంలో చేరుకుంది. ప్రయాణికులు కాలకృత్యాలు తీర్చుకోవడంతో పాటు అల్పాహారం కోసం డ్రైవర్ బస్సును హోటల్ వద్ద నిలిపాడు. అందరితో పాటే బస్సులు నగదు ఉన్న బ్యాగును వదిలి వెంకటేష్ దిగాడు. అల్పాహారం తిన్న అనంతరం బస్సులోకి వెళ్లగా రూ.23లక్షల నగదు ఉన్న బ్యాగు కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేశాడు. అయితే బస్సును అనుసరించిన ఓ కారులో నుంచి దిగిన గుర్తుతెలియని వ్యక్తి బస్సు ఎక్కి నగదు ఉన్న బ్యాగును భుజానికి వేసుకుని తాపీగా వెళ్తున్న దృశ్యాలు హోటల్‌లోని సీసీ ఫుటేజీల్లో నమోదయ్యాయి. ఆ కారు ఎక్కడికి వెళ్లిందనే కోణంలో పోలీసులు టోల్‌ప్లాజాల సీసీ ఫుటేజీలను పరిశీలించి, దర్యాప్తు చేస్తున్నారు.



ప్రైవేట్ బస్సులు ఆపుతున్న హోటల్

2019లో ఆర్టీసీ బస్సులో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన నందాల సంజీవరెడ్డి హైద్రాబాద్‌లోని ఓ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో లోన్ ద్వారా కారు కొనేందుకు గుంటూరులోని ఓ బ్యాంక్‌లో రూ.10.35లక్షల నగదును డ్రా చేశాడు. హైదరాబాద్‌కు వెళ్లేందుకు నిజామాబాద్ డిపోకు చెందిన గరుడ(టీఎస్16జెడ్-0227) బస్సులో తన మిత్రుడు రాజశేఖర్‌రెడ్డితో కలిసి విజయవాడలో గురువారం తెల్లవారుజామున ఎక్కాడు. బస్సులో మొత్తం 21మంది ప్రయాణికులు ఉండగా నార్కట్‌పల్లి శివారులోని పూజిత హోటల్ వద్ద డ్రైవర్ బాలశౌరి బస్సును ఆపాడు. ఐతే బ్యాగును సీటు వద్దే ఉంచి మిత్రుడితో కలిసి బస్సు సంజీవరెడ్డి దిగాడు. మూత్రవిసర్జన చేసి బస్సులోనికి వచ్చే సరికి బ్యాగు కనిపించలేదు. బస్సు చివరి వరుసలో ఉన్న సీట్లలో పడేసి ఉన్న బ్యాగును తెరిచి చూస్తే డబ్బులు మాయమయ్యాయి. అయితే బస్సులో అప్పటి వరకు ప్రయాణించిన ఓ వ్యక్తినే డబ్బులు దొంగిలించి ఉండొచ్చని నిర్ధారణకొచ్చారు. చోరీ సమాచారం అందుకున్న అప్పటి నార్కట్‌పల్లి సీఐ నరేందర్ బస్సులో ఉన్న అందరి ప్రయాణికులను విచారించి వీడియో తీసుకున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినా ఛేదించలేకపోయారు.

2021లో రూ.30లక్షలు

ఒకే తరహాలో 2022 సంవత్సరంలోనూ రూ.30 లక్షలను గుర్తుతెలియని వ్యక్తులు బస్సులో నుంచి అపహరించారు. ఆ ఘటనలో చోరీకి పాల్పడిన గ్యాంగ్ మధ్యప్రదేశ్‌కి చెందిన ముఠాగా గుర్తించారు. ఆ రాష్ట్రానికి వెళ్లిన పోలీసుల బృందానికి ఆధారాలు లభించలేదని తెలిసింది.



బ్యాగుతో వెళ్తున్న అనుమానితుడు

ఎలా తెలుస్తోంది...

చోరీ ఘటనలో గుర్తుతెలియని వ్యక్తులు బస్సు ఎక్కి సరాసరి డబ్బుల బ్యాగు ఉన్న సీటు వద్దకే ఎలా వెళ్తున్నారనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. రూ.లక్షల మొత్తంలో ఉన్న బ్యాగును సీటుపైనే అజాగ్రత్తగా వదిలేసి కిందకు ఎలా దిగుతారనేది అందరిలో మెదలుతున్న ప్రశ్న. ఒకవేళ డబ్బులతో ప్రయాణిస్తున్న వ్యక్తికి చోరీ ఘటనకు సంబంధం లేదనుకుంటే ఆ ప్రయాణికుడికి ఎవరైనా అనుసరించడమో లేదా అదే బస్సులో చోరీ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తి ఎవరైనా ప్రయాణించడమో జరగాలనే కోణంలో పోలీసులు యోచిస్తున్నారు. ఇవన్నీ ఓ పథకం ప్రకారమే ఉమ్మడి ప్రణాళికతో జరుగుతున్నట్లు అనుమానిస్తున్నారు.

దర్యాప్తు చేస్తున్నాం

పూజిత హోటల్ వద్ద ఆగి ఉన్న బస్సులో రూ.25లక్షల నగదు ఉన్న బ్యాగు చోరీ జరిగిన ఘటనపై సీఐ నాగరాజు పర్యవేక్షణలో దర్యాప్తు జరుపుతున్నాం. నల్లగొండ సీసీఎస్ నుంచి బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించాం. హోటల్ వద్ద బస్సు ఆగిన నిమిషాల్లోపే ఓ కారు వచ్చి ఆగింది. ఆ కారులో నుంచి గుర్తుతెలియని వ్యక్తి దిగి వచ్చి బస్సు ఎక్కి డబ్బులున్న బ్యాగును భుజాన వేసుకుని దిగినట్లుగా సీసీ ఫుటేజీల్లో రికార్డైంది. సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నాం.

క్రాంతికుమార్, ఎస్ఐ, నార్కట్‌పల్లి

అనుమానాస్పదస్థితిలో
రైతు మృతి




నారాయణరెడ్డి మెడపై గాయాలు

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా గుడిపల్లి మండలకేంద్రంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుడిపల్లి గ్రామానికి చెందిన పోశంరెడ్డి నారాయణరెడ్డి(55) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం వ్యవసాయ బావి వద్ద ఉన్న నాటుకోళ్లను కమ్మేందుకు వెళ్లాడు.ఎంతకూ తిరిగి రాలేదు. ఫోన్ చేసినా తీయకపోవడంతో నారాయణరెడ్డి భార్యకు అనుమానం వచ్చింది. వెంటనే మనుమడిని చూసి రమ్మని చెప్పి పంపింది. అతడు స్నేహితుడితో కలిసి వెళ్లగా ఫోన్ ఒక చోట, చెప్పులు మరో చోట పడి ఉండటంతో చుట్టూ వెతికారు. రక్తపు మరకలు కనిపించడంతో అటు వైపు వెళ్లగా బావిలో శవమై పడిఉన్నాడు. వెంటనే బయటికి తీశారు. శరీరంపై అక్కడక్కడ పొడిచిన గాయాలు న్నాయి. దీంతో స్థానికులు హత్యగా అనుమానిస్తున్నారు. సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో కూలీ ఆత్మహత్య

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఆదివారం జరిగింది. ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణం తిలక్‌నగర్ కాలనీకి చెందిన లింగం శ్రీను(48) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ మధ్య నూతన ఇంటి నిర్మాణం చేస్తుండగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. ఆ సమస్యలు తట్టుకోలేక మానసికంగా కుంగిపోయి ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంట్లో ఉరివేసుకున్నాడు. శ్రీనుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు రవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వాహనం అదుపు తప్పి యువకుడు మృతి



చింతల కృష్ణ(ఫైల్)

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో గేదెను ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గుర్రంపోడు మండలం మునికానిగూడెం గ్రామానికి చెందిన చింతల కృష్ణ(29) ఆదివారం బైక్‌పై తన అత్తగారి ఇల్లు అయిన చందంపేట మండలంలోని ముదుదండ్ల గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి పయనమయ్యాడు. ఈ క్రమంలోనే మార్గమధ్యలో గుమ్మడవెల్లి గ్రామ సమీపంలోకి ఒక్కసారిగా గేదె అడ్డుగా వచ్చింది. వేగంతో గేదెను బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న చింతల కృష్ణ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో దేవరకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే కృష్ణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కృష్ణకు భార్య సైదమ్మ, మూడు నెలల పాప ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఈ ఘటనకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

బైక్‌లు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): బైక్‌లు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలో ఆదివారం జరిగింది. భూదాన్‌పోచంపల్లిలో ఓ ప్రైవేటు మాస్టర్ వీవర్ వద్ద జెల్ల రాము(24) కూలీకి పనిచేసి జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం తన బైక్‌పై జెల్ల దేవేందర్‌తో కలిసి జలాల్‌పూర్‌లోని అర్బన్ పార్క్‌కు వెళ్లి ఇంటికి వస్తున్నాడు. మార్గమధ్యలో గుర్తుతెలియని యువకుడి స్కూటీతో అతివేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో రాముతో పాటు దేవేందర్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

నేత్రపర్వంగా ఎదుర్కోలు మహోత్సవం

● ఉదయం సింహవాహనం.. రాత్రి అశ్వవాహనంపై ఊరేగింపు ● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట దేవస్థానం అనుబంధ ఆలయం పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి విశేష ఘట్టమైన ఎదుర్కోళ్ల మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. సాయంత్రం వేద పారాయణాలు, హవనం చేపట్టి స్వామి అమ్మవారిని బంగారు ఆభరణాలు, వజ్రవైఢూర్యాలు, వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించారు. వేద మంత్ర పఠనాలు, మంగళ వాయిద్యాల నడుమ అశ్వవాహనంపై నృసింహుడు, ముత్యాల పల్లకిలో లక్ష్మీఅమ్మవారిని ఆలయ కల్యాణమండపానికి ఊరేగింపుగా చేర్చి ఎదుర్కోలు మహోత్సవం సంప్రదాయరీతిలో నిర్వహించారు. అర్చక, అధికార బృందం ఆధ్యాత్మిక వాదసంవాదాల నడుమ ఎదుర్కోలు మహోత్సవం అత్యంత ఆహ్లాదకరంగా సాగింది. లోకకల్యాణం.. విశ్వశాంతి కోసం జగద్రక్షకులైన లక్ష్మీనరసింహుల తిరుకల్యాణోత్సవాన్ని సోమవారం రాత్రి తులా లఘ్న సుమూహూర్తంలో జరపడానికి వేద పండితులు ముహూర్తం నిర్ణయం జరిపారు.

ఆలయంలో ఉదయం

స్వామివారిని యోగానంద లక్ష్మీనారసింహుడిగా అలంకరించి సింహ వాహనంపై ఉదయం తిరువీధుల్లో ఊరేగించారు. వేకువజాముననే స్వయంభువులను కొలుస్తూ నిత్యారాధనలు, ఆలయ మండపంలో దివ్య ప్రబంధ పారాయణాలు, మూలమంత్ర, మూర్తిమంత్ర జపాలు, క్షేత్రమహాత్మ్య పఠనాలను రుత్వికులు, అర్చకులు చేపట్టారు. యాగశాలలో పంచసూక్తాలు, మూల మంత్రాలతో హోమ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దివ్యమనోహరంగా యోగనంద లక్ష్మీనారసింహుడిగా అలంకరించి సింహవాహనంపై అధిష్ఠింపజేసి తిరువీధులలో ఊరేగింపు నిర్వహించారు. అలంకార సేవకు దేవస్థాన కల్యాణ మండపంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవ పర్వాలను దేవస్థాన ప్రధానార్చకులు నల్లంథిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, ఉప ప్రధానార్చకులు భట్టర్ సురేంద్రాచార్యులు, పాతగుట్ట ముఖ్య అర్చకులు కొడకండ్ల మాధవాచార్యులు, అర్చకబృందం, రుత్వికులు నిర్వహించగా వేడుకల్లో ఈవో ఏ. భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో దూశెట్టి క్రిష్ణ, పర్యవేక్షకుడు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

సింహవాహన విశిష్టత

బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని వివిధ అలంకారసేవల్లో అలంకరించి తిరువీధి సేవలు నిర్వహించడం ఆలయ సంప్రదాయం. సింహ వాహనంపై యోగనందుడిగా ఊరేగించే వేడుక అత్యం ముక్తి ప్రదమని పురాణాలు చెబుతున్నాయని, సింహము శౌర్యమునకు, సహనమునకు ప్రతీకని ఈ రెండు లక్షణాలు కలిగిన తత్వమే సింహ వాహన విశిష్టత.



హారతులతో వస్తున్న మహిళా భక్తులు

అశ్వవాహన విశిష్టత

ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియ నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలుపుతోంది. స్వామి అశ్వవాహనం అధిష్టించి భక్తులకు కల్కి రూపంలో దర్శనమిస్తాడు. తన నామ సంకీర్తనతో కలిదోషాలకు దూరంగా ఉండమని ప్రబోధిస్తున్నారు. అశ్వం సర్వ లక్షణ లక్షితమూ నాలుగు వేదాలకు ప్రతీకమై సత్త్వగుణానికి సంకేతమై తెలుపు వర్ణం కలిగి ఉండి స్వామి అమ్మవారికి ప్రీతిని కలిగించి ప్రధాన భూమికను పోషించడమే అశ్వ వాహన విశిష్టతని దేవస్థాన ప్రధానార్చకులు నల్లన్‌థిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు వివరించారు. బ్రహ్మోత్సవాల్లో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సోమవారం ఉదయం స్వామివారికి తిరుమంజనాలు, అలంకార సేవల్లో శ్రీరామావతారంలో హనుమంత వాహన సేవ, రాత్రి గజవాహన సేవలోస్వామి, అమ్మవార్ల తిరుకల్యాణోత్సవ వేడుకలు నిర్వహిస్తారు.

యాదగిరికొండపై భక్తుల రద్దీ



యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆవరణలో భక్తుల సందడి

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి దర్శనార్థం వచ్చిన ఆదివారం భక్తులతో రద్దీ నెలకొంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 40వేల మంది భక్తులు క్షేత్ర దర్శనానికి రాగా ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లు భక్తులతో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తజనుల రద్దీ కొనసాగింది. ప్రత్యేక దర్శనాలకు అర్ధగంట ధర్మదర్శనాలకు రెండు గంటల సమయం పట్టింది. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ. 49,00,371ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు. సుప్రభాత సేవతో స్వామి అమ్మవారిని మేల్కొపిన అర్చకులు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు.

మహాకుంభాభిషేకానికి హోమగుండాలు

ఆలయంలో మహాకుంభాభిషేకం నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. ఈ నెల 19 నుంచి ప్రారంభమై 23న నిర్వహించే కళావరోహణతో కార్యక్రమం ముగుస్తుంది. ఈ మహా క్రతువుకు ఎన్నికల కమిషన్ అనుమతితో సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొంటారని ఈవో తెలిపారు. ఆలయ ఉత్తర తిరువీధిలో 36/36 విస్తీర్ణంలో హోమ గుండాలు సిద్ధం చేస్తున్నారు. చంద్ర, త్రిభుజ, చతురస్ర తదితర ఐదు హోమ గుండాల్లో నలుగురు దేవతల హవనం నిర్వహిస్తారు. యజ్ఞశాలలో 15మంది యాజ్ఞికులు, వేద పారాయణాలు 16మంది పారాయణీ కులు, నారసింహమూలమంత్రం, సుద ర్శన మూల మంత్రం, లక్ష్మీదేవి మూల మంత్రం తదితర మూలమంత్ర పఠనాలకు 108మంది రుత్వికులు, భోజన వంటలు చేసేందుకు 15మంది అదనంగా పాల్గొంటారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి పర్యవేక్షణలో మహాయాగం నిర్వహించనున్నారు.

ఎస్సీ వర్గీకరణతో సీఎం దేశానికే దిక్సూచి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేలు

మోత్కూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసి సీఎం రేవంత్‌రెడ్డి దేశానికే దిక్సూచిగా నిలిచారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు ఆర్యవైశ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్లకు పైగా సాగుతున్న ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన ఉద్యమాల నేపథ్యంలో, ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చన్న సుప్రీంకోర్టు తీర్పు మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేశారన్నారు. బీసీ కులగణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. రెడ్డి హాస్టల్‌లో ఆ నాడు అరుంధతి మహాసభలు నిర్వహించిన యోధుడు సువరం ప్రతాపరెడ్డి, తెలంగాణ సాయుధ పోరాటం సందర్భంగా మాదిగలను యాదగిరిగుట్ట ఆలయ ప్రవేశం చేయించిన రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డిల సరసన ఎస్సీ వర్గీకరణ చేసి సీఎం రేవంత్‌రెడ్డి నిలిచారన్నారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి తన పక్షాన, తన తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం కవితలక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, నాయకులు పోలెబోయిన లింగయ్యయాదవ్, ఎల్సోజు నరేష్, గుండగోని రామచంద్రు, ఏ. అవిలిమల్లు, బొల్లెపల్లి వెంకటయ్య, ఆర్.బాలరాజు ఉన్నారు.

కాలీ ఫ్లవర్ సాగు.. ఆదాయం బాగు

● తక్కువ పెట్టుబడి ● స్వల్పంగా నీటి వినియోగం ● లాభంపై ఆశాభావం వ్యక్తం చేస్తున్న రైతు



తుర్కపల్లి మండలం నాగాయపల్లిలో సాగుచేసిన కాలీ ఫ్లవర్ పంట



తుర్కపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): సాధారణ పంటలకు భిన్నంగా కాలీ ఫ్లవర్(కోసు పువ్వు) సాగుతో తక్కువ సమయంలో అధిక ఆదాయం సంపాదిస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు ఓ గిరిజన రైతు. యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం నాగాయపల్లితండాకు చెందిన ధరావతు జయిరాం తనకున్న ఎకరం 20 గుంటల భూమిలో కొంత పొలంలో వరి సాగు చేశాడు. ముప్పావు ఎకరంలో భూమిలో కాలీ ఫ్లవర్ పంటను డ్రిప్ పైపులతో సాగు చేశాడు. తక్కువ నీటి వినియోగంతో పాటు తక్కువ పెట్టుబడి, తక్కువ సమయంలో సమయంలో పంట చేతికొస్తుందనే ఉద్దేశంతో ఈ పంటను సాగు చేసినట్టు రైతు తెలిపాడు. ప్రధానంగా ఈ పంట సాగును శీతాకాలంలో చేస్తారని పంట దిగుబడి 90-100 రోజుల్లో చేతికొస్తుందని తెలిపాడు.

సాగుకు పెట్టుబడి ఖర్చులు

కాలీ ఫ్లవర్ సాగును చేపట్టడం కోసం ముందుగా దుక్కిని తయారు చేసుకోని గత డిసెంబరు నెలలో గజ్వేల్ మార్కెట్‌లో మార్కెట్‌లో ఒక మొక్కకు 0.60 పైసల చొప్పున 12వేల మొక్కలుకు గాను రవాణా చార్జీలు కలుపుకొని రూ.8వేలు అయిందని రైతు తెలిపారు. అంతేకాకుండా లారీ కోడి ఎరువు, దుక్కి దున్నకానికి అయిన ఖర్చులు, డీఏపీ, యూరియా, కలుపు కూళ్ల కలుపుకొని రూ.35వేల వరకు పెట్టుబడి ఖర్చు వచ్చిందని, కాలీ ఫ్లవర్ పంట చేతి కొచ్చిందని ఇప్పటి వరకు 300 వరకు కాలీ ఫ్లవర్ గడ్డలను ఒక్కో గడ్డకు రూ.15ల చొప్పున సికింద్రాబాద్ అల్వాల్ మార్కెట్‌లో విక్రయించినట్టు తెలిపారు.

ప్రభుత్వం ప్రొత్సాహం అందించాలి



కొన్ని సంవత్సరాలుగా నేను టమాట, వంకాయ వంటి కూరగాయాల సాగు చేసానని ఈ సారి వినూత్నంగా కాలీ ఫ్లవర్ సాగు చేస్తున్నాను. ఇప్పటికి రూ.15ల చొప్పున 300 వరకు కాలీ ఫ్లవర్ మొక్కలను వి క్రయించా. కూరగాయల సాగును చేపట్టేందుకు కావాల్సిన డ్రిప్ పైపులు, స్ప్రింక్లర్లు, విత్తనాలను సబ్సిడీపై అందించాలి.

● ధరావతు జయిరాం రైతు, నాగాయపల్లి గ్రామం, తుర్కపల్లి మండలం

24 పేజీల బుక్‌లెట్.. సీక్రెట్ కోడ్

(5వ పేజీ తరువాయి)

వెంటనే ఏ సెంటర్‌లో లీకేజీ అయ్యింది. విద్యాశాఖ అధికారులకు తెలుస్తుంది. దీంతో ప్రశ్నాపత్నం లీకేజీని ఉద్యోగులు సాహసించరని అధికారులు బావిస్తున్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలో పట్టుబడే ఉద్యోగులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించడంతో పాటు శిక్షలు పడేలా కేసులు నమోదు చేయనున్నారు.

ప్రతీ విద్యార్థికి 24 పేజీల బుక్‌లెట్

పరీక్షల గదిలోకి వెళ్లిన ప్రతీ విద్యార్థికి పరీక్ష రాసేందుకు 24 పేజీల బుక్‌లెట్ అందిస్తారు. దీంతో అదనపు సమాధాన పత్రాలను అడిగే ఇబ్బంది తప్పనుంది. అలాగే ఈ విద్యాసంవత్సరం నుంచి పరీక్షా ఫలితాల్లో గ్రేడింగ్ విధానాన్ని రద్దుచేశారు. ఇంటర్నల్, థియరీ పరీక్షల మార్కులను కలిపి వంద మార్కులకు తుది మార్కులను ప్రకటిస్తారు. 2024-25 విద్యాసంవత్సరానికి మాత్రమే ఇంటర్నల్ మార్కులు లెక్కించనుండగా 2025-26 విద్యా సంవత్సరం నుంచి వంద మార్కులకు విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఆరు సబ్జెక్ట్‌లకు ఏడు రోజుల పాటు పరీక్షలు జరుగనున్నాయి. సైన్స్‌లో మాత్రమే జీవశాస్త్రం, భౌతిక శాస్త్రానికి వేర్వేరుగా రెండు రోజులపాటు పరీక్షలు జరగనుండగా మిగతా ఐదు సబ్జెక్ట్‌లకు ఒక్కో పరీక్ష నిర్వహిస్తారు. పదో తరగతి లాంగ్ మెమోలపై విద్యార్థుల పర్మినెంట్ ఎడ్యూకేషన్ నెంబర్ (పెన్)ను ముద్రించనున్నారు.

ఆరుబయటే మధ్యాహ్న భోజనం

మునుగోడు మండలకేంద్రంలోని హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం నిర్వాహణకు మౌలిక సౌకర్యాలు కొరవడ్డాయి. పాఠశాలలో ఎండలు కాసినా.. వర్షాలు కురిసినా.. విద్యార్థులు నేల మీద, చెట్ల నీడలో భోజనం ఆరుబయట చేయాల్సిన పరిస్థితి నెలకొంది. (ఆంధ్రజ్యోతి- మునుగోడు)

● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ● సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి



చెట్ల కింద భోజనం చేస్తున్న విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) ఎండలో భోజనం వడ్డిస్తున్న సిబ్బంది

మధ్యాహ్న భోజనం చేసేందుకు సరైన వసతులు లేక నేల మీద, చెట్ల నీడలో కూర్చుని విద్యార్థులు భోజనం చేస్తున్నారు. అంతే కాకుండా పాఠశాల ప్రధాన రహ దారిపై ఉండడంతో ప్రతి నిత్యం దుమ్ము, ధూళి బారిన పడుతూ భోజనం చేయాల్సిన దుస్థితి నెలకొంది. సమ స్య ఫలితంగా విద్యార్థులు భోజనం పర్యవేక్షించే ఉపా ధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులకు సైతం ఇబ్బందులు తప్పటం లేదు.

భోజనశాల భవనం అంతంత మాత్రమే.

హైస్కూల్‌లో ప్రధాన ద్వారం పక్కనగల ఆవరణలో భోజనశాల భవనం లక్షలు ఖర్చు చేసి నిర్మించారు. కానీ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అది లేకపోవడంతో బాలికలు మాత్రమే భోజనం చేస్తున్నారు. బాలురు మా త్రం ఆరు బయటనే భోజనం చేశారు. భవనంలో వంట తయారీకి సైతం సౌకర్యాలు సక్రమంగా లేవు. మధ్యాహ్నం సమయంలో ఎండలు ముర్రు మంటున్నాయి. ఈ కారణంగా బాల,బాలికలు ఇరు వురికి ఇబ్బందులు తప్పడం లేదు. ఎండకు ఓర్చుకొని ఉన్నప్పటికీ ఇక వానకాలంలో వర్షం వచ్చిందంటే ఇబ్బం దులు వర్ణనా తీతం. చిన్నపాటి వర్షం వచ్చినా ఆవర ణలో వరదలు ముంచెత్తుతాయి. ప్రధాన ద్వారం ఎదు రుగా భోజనశాల భవనం వెళ్లకుండా వరదనీరు నిలుస్తోంది. వర్షంలో తడుస్తూనే వరద నీటిలో నుంచి నడుస్తూ వెళ్లి భోజనం చేయలని విద్యార్థులు వాపో తున్నారు.

పస్తులతో విద్యార్థులు

భోజనం చేయాలంటే సహసం చేసే పరిస్థితులు నెలకొన్నాయి.మధ్యాహ్నం ఎండ వేడిమిని విద్యార్థులు తట్టుకోలేక పోతున్నారు. దీంతో కొందరు విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయకుండా పస్తులుంటున్నారు. సమాచారం. అంతేకాకుండా భోజనాలు చేసే చోట వ్యర్థాలు వేసేందుకు చెత్త డబ్బాలు ఏర్పాటు చేయలేదు. భోజనాలు మిగిలిన అన్నం ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ పడేసే పరిస్థితి నెలకొంది. చెట్ల నీడలో కూర్చుని అన్నం తింటున్న సమయంలో పక్షులు రెట్ట వేస్తే అన్నం పడేసిన విద్యార్థులు తిన కుండా పోతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మధ్యాహ్నం భోజనం వడ్డింపునకు వివిధ సమస్యలు ఉన్నాయి.ప్రస్తుతం ఎండలు అధికమయ్యాయి. వర్షం వచ్చినప్పుడు సైతం ఆవరణలో వరద నీరు పారుతోంది. తడుస్తూనే వరద నీటి నుంచి వెళ్లి భోజనం పెట్టుకొని చెట్ల నీడలో నేలపై కూర్చుని భోజనం చేయాలి.

-కురిమిల్ల నందీశ్వర్ 9వ తరగతి

అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం

హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం నిర్వహణ ఇబ్బందిగా ఉంది. మధ్యాహ్నం సమయంలో ఎండ వేడిమికి విద్యార్థులతో పాటు తాళలేక పోతున్నాం. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

-బీ. అంజయ్య, ప్రధానోపాధ్యాయుడు

బ్రాహ్మణులు ఐక్యంగా పనిచేయాలి

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణులు సమస్యలను ఐక్యంగా పరిష్కరించుకోవాలని బ్రాహ్మణసేవా సమాజం సూర్యాపేట అధ్యక్షుడు చకిలం రాజేశ్వర్‌రావు అన్నారు. బ్రాహ్మణ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన పురోహిత సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పంచాంగం ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. సమాజానికి దిశానిర్దేశం చేసే బ్రాహ్మణులు తమ గౌరవం పెంచుకునేలా ఉండా లన్నారు. పౌరోహిత్యం సేవా భావంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు ఆదుర్తి రమేష్‌చంద్ర, కట్టికోల పూర్ణచందర్‌రావు, యల్లంభట్ల కృష్ణమూర్తి, టేకులపల్లి శ్రీనివాసరావు, మంత్రమూర్తి శంకరమూర్తి, శ్రీరామకవచం నాగయ్యశాస్త్రి, కృష్ణమోహన్, రమేష్‌శర్మ, ప్రసాద్‌శర్మ, లక్ష్మణశర్మ, కిశోర్‌శర్మ, వెంకటాచార్యులు, రామచంద్రమూర్తి, నర్సింహామూర్తి పాల్గొన్నారు.

కౌన్ బనేగా ఎమ్మెల్సీ?

(5వ పేజీ తరువాయి)

ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి టీపీఆర్టీయూ అభ్యర్థిగా బరిలోకి వచ్చినా కాంగ్రెస్ అధికారికంగా మద్దతివ్వలేదు. తనకి అధికారికంగా మద్దతివ్వాలని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, మూడు ఉమ్మడి జిల్లాల మంత్రులకు హర్షవర్ధన్ ఇప్పటికే విన్నవించినా పార్టీ నిర్ణయం ప్రకటించలేదు. మరోవైపు పీఆర్టీయూ అభ్యర్థి సైతం కాం గ్రెస్ మద్దతుకోసం ప్రయత్నిస్తున్నారని ఈ పరిస్థితిలో పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుందనే విషయం పై ఆసక్తి నెలకొంది. గత ఎన్నికల్లో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్సీ పీఆర్టీయూ అభ్యర్థి పూల రవీందర్‌కి మద్దతు ఇచ్చిన బీఆర్‌ఎస్ ఈఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వబోమని ప్రకటించింది.

టోల్‌గేట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



టోల్‌గేటు వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): టోల్‌గేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ స్థానిక వాహనదారుల వద్ద నుంచి టోల్ యాజమాన్యం ఫీజు వసూలు చేస్తున్నారని, వెంటనే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. 20 కిలోమీటర్ల వరకు స్థానికులకు రవాణా సౌకర్యం కల్పించాల్సి ఉన్నా ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి యాజమాన్యంపై చర్యలు తీసుకొని స్థానికులకు ఉచిత రవాణా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి, నాయకులు చిలకరాజు శ్రీను, లక్ష్మి, రావుల సత్యం, మదార్, ఊదర వెంకన్న, భరత్, రాంరెడ్డి, రంజిత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సైదులు, వెంకట్, వినయ్, పావని తదితరులు పాల్గొన్నారు.


మహాలక్ష్మి ఆలయంలో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా శ్రీమన్నారాయణ తిరు కల్యాణం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాండ్ర - కక్కిరేణి గ్రామాల శివారులో నిర్మితమైన అనంత స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మీదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం మహాలక్ష్మీ-శ్రీమన్నారాయణ తిరుకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. యాజ్ఞికులు వంశీకృష్ణమాచార్యుల ఆచార్యత్వంలో మూడు రోజులుగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాత సేవ, మహాలక్ష్మీ యాగం, సంప్రోక్షణ, చక్రస్నానం, బలిహరణ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం స్వామి అమ్మవార్ల తిరు కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, భేరీ పూజ, ఏకాంత సేవ, పండిత సన్మానాలతో ఉత్సవ ముగింపు జరిగింది. కార్యక్రమంలో శ్రీరామదాసు సేవా సమితి అధ్యక్షుడు ఆలయ నిర్మాణదాత ఉండ్ర భాగ్యమ్మలింగారెడ్డి, బండ సాగర్‌రెడ్డి, బత్తుల ఊశయ్య, దాసరి రాజు, జెరిపోతుల భరత్, దొండ రమేష్, బండ అంజిరెడ్డి, బత్తిని రాంబాబు, బొడిగె స్వామి, గణేష్, మచ్చగిరి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు


సర్వే కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం నాయకుడు మల్లేశం

గట్టుప్పల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం అన్నారు. మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో వ్యవసాయ కూలీలు, చేనేత, గీత కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు, వాళ్ల జీవన స్థితిగతులపై సర్వే చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కర్నాటి సుధాకర్, పెదగాని నరసింహ, కర్నాటి వెంకటేశం, కక్కునూరి నగేష్, పసుపుల చెన్నయ్య, బొబ్బల చంద్రయ్య, కర్నాటి యాదయ్య, ముసుకు బుచ్చిరెడ్డి, పసుపుల ఏడుకొండల్, ఖమ్మం అబ్బయ్య, దుబ్బాక శంకరయ్య, గాలయ్య పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరాన్ని పరిరక్షించాలి

నల్లగొండ కల్చర ల్, ఫిబ్రవరి 9 (ఆం ధ్రజ్యోతి): ప్రతి ఒ క్కరూ మొక్కలను నాటి పర్యావరాన్ని పరిరక్షించాలని ఉందని క్లీన్‌హోమ్- గ్రీన్‌హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో ఆదివారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో 5 వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవకోటికి ప్రాణాధారం మొక్కలేనని అన్నారు. మొక్కలను నాటి సంరరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ వైస్ గవర్నర్ వీరెల్లి సతీష్‌కుమార్, కిషోర్‌కుమార్, డీఆర్‌డీఏ ఏపీడీ శారద, మేనేజర్లు అరుణ్‌కుమార్, రామలింగయ్య, నాగలక్ష్మి, జానకి, శ్రవణ్‌కుమార్, సంధ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న మణిరాజు

హామీలను వెంటనే అమలుచేయాలి


కరపత్రం విడుదల చేస్తున్న సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

నకిరేకల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. నకిరేకల్ పట్టణంలోని మల్లారెడ్డి స్మారక భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో చలో హైదరాబాద్ సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఈ నెల 20వ తేదీన నిర్వహించే చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, నాయకులు ఉపేంద్ర, బొమ్మిడి నగేష్, గజ్జి రవి, మామిడోజు వెం కటేశ్వర్లు, చెరుకు సైదులు, పిట్టల అనిల్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కాషాయ పార్టీలో అసమ్మతి రగడ


బీజేపీ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు

(5వ పేజీ తరువాయి)

అంతవరకు ఎలాంటి క్రియాశీలక సభ్యత్వం లేకపోయినా, పార్టీలో బూత్‌స్థాయినుంచి జిల్లాస్థాయి వరకు ఎలాంటి పదవి నిర్వహించకపోయినా వర్షిత్‌రెడ్డిని నేరుగా జిల్లా అ ధ్యక్షుడిగా నియమించారని చెబుతున్నారు. తాజాగా సంస్థాగత ఎన్నికల్లోనూ పార్టీ జిల్లా అధ్యక్ష నియామకానికి రెండుసార్లు క్రియాశీలక సభ్యత్వంతోపాటు 45 ఏళ్ల పైబడి ఉండాలనే నిబంధన విధించారని, ఈ నిబంధనకూ విరుద్ధంగానే వర్షిత్‌ని ఎంపిక చేశారని ఆరోపిస్తున్నారు. పార్టీకి సుదీర్ఘకాలంగా తాము సేవలందించామని, అధ్యక్ష ఎన్నిక సందర్భంగా పార్టీ కీలక నిర్ణయం తీసుకునే సందర్భంలో కనీసం తమని సంప్రదించకుండా ఏకపక్షంగా నియామకం ఎలా చేస్తుందని అసమ్మతివర్గ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అధిష్ఠానంలో కీలకమైన వ్యక్తులకు జిల్లా పార్టీలో జరుగుతున్న ఇబ్బందులు, వర్షిత్‌రెడ్డిని వ్యతిరేకించడానికి గల కారణాలను తెలియజేసినా, సదరు నేతలు అధిష్ఠాన ముఖ్యులకు ఇక్కడి సమస్యలను సరిగ్గా తెలియజేయలేకపోయారని, అందువల్లే ఈ నియామకం జరిగిందని చెబుతున్నారు.

మొదటి నుంచి నిరసన

వర్షిత్‌రెడ్డి నియామకంపై మొదటిరోజు నుంచి తాము నిరసన వ్యక్తం చేస్తున్నా అధిష్ఠానం పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామకంపై పునఃసమీక్ష జరిపే వరకూ తమ నిరసన కొనసాగుతుందని పేర్కొంటున్నారు. పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరయ్యే కార్యక్రమం సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తేనయినా అధిష్ఠానానికి కనువిప్పు కలుగుతందనే విశ్వాసంతో ఆదివారం నిరసన తెలిపినట్లు వెల్లడించారు. నిరసన వ్యక్తం చేసినవారే కాకుండా జిల్లావ్యాప్తంగా కీలకమైన బాధ్యతల్లో ఉన్నవారంతా ఈ నియామకాన్ని వ్యతిరేకిస్తున్నారని, దీనిపై పార్టీ ముఖ్యనేతలు అభిప్రాయసేకరణ చేపట్టాలని కోరుతున్నారు. సంస్థాగత ఎన్నికల్లో పార్టీ అధ్యక్ష పదవికి వర్షిత్‌రెడ్డితోపాటు దరఖాస్తు చేసుకున్న బండారు ప్రసాద్ నేతృత్వంలో నిరసనలు కొనసాగుతున్నాయి. అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న మాదగోని శ్రీనివాస్‌గౌడ్, దోనూరి వీరారెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, కడగంచ రమేష్, పిల్లి రామరాజుయాదవ్, తూటుపల్లి రవీందర్, వంగూరి రాఖీ, పోతేపాక సాంబయ్య ఆదివారం జరిగిన వర్క్‌షాప్‌కు సైతం హాజరవలేదు. ఏదేమైనా అధిష్ఠాన ముఖ్యులు స్పందించి నల్లగొండ పార్టీలో చెలరేగిన అసంతృప్తిని సద్దు మ ణిచేందుకు చర్యలు తీసుకోవాలని పరిస్థితి ఇలాగే కొనసాగితే ముున్ముందు పార్టీకి ఇబ్బందికరంగా మారే ప్రమాదముందని పార్టీ నాయకులు ఆంధ్రజ్యోతితో పేర్కొన్నారు.

కట్టమైసమ్మ ఆలయ నూతన కమిటీ

మునుగోడు రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పలివెల గ్రామ కట్టమైసమ్మ గుడి నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గజ్జెల మల్లయ్య, ఉపాధ్యక్షుడు ఆనగంటి నర్సింహ, కార్యదర్శి మార్త నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శి ఆనగంటి కృష్ణ, కోశాధికారి చెరుకు సైదులు, సహాయ కోశాధికారి గోసుకొండ మల్లేష్, కమిటీ సభ్యులుగా పూల శ్రీనివాస్, శ్రవణ్, నర్సింహ, వెంకులు, ముత్తయ్య, లింగస్వామి, బోడయ్య, మదనాచారి, గోపాల్, వెంకన్న, సైదులు, సత్యనారాయణలను ఎన్నుకున్నారు.


ప్రమాదకరంగా బావులు


మాదారం నుంచి ఇటుకలపహాడ్ రోడ్డులో ప్రమాదకరంగా బావి

- రోడ్ల పక్కనే ఉన్న బావులతో పొంచి ఉన్న ప్రమాదం
- కనిపించని హెచ్చరిక బోర్డులు
- పట్టించుకోని అధికారులు

శాలిగౌరారం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్ల వెంట ఉన్న బావులు ప్రమాదకంగా ఉన్నాయి. అంతేకాక చెట్లతో నిండి ఉన్నా యి. ఆయా ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ఎప్పుడు ఏ ప్రమా దం జరుగుతుందోనని ప్రయాణికులు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని మాదారం నుంచి ఇటుకులపహాడ్‌కు వెళ్లే ప్రధాన రోడ్డులో బావి ప్రమాదభరితంగా ఉంది. ఈ బావి రోజు రోజు కోతకు గురవుతూ రోడ్డు దగ్గరికి వస్తుండటం ఆ రహదారిలో వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉట్కూరు నుంచి మాదారం వెళ్లే ప్రధాన రహదారి వెంట ప్రమాదకరమైన మూల మలుపుతో పాటు పడావుపడిన బావి ఉంది. రాత్రి వేళల్లో ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల ఫోకస్‌కు కనిపించక పోవడం తో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఇదే రోడ్డులో బావి వద్దనే ట్రాక్టర్ బోల్తా పడటంతో ఒక కూలి మృతి చెందింది. శాలిగౌరారం గ్రామం నుంచి ఆకారం ఎక్స్‌రోడ్డు వరకు ఉన్న రహదారిలో కూడా ఒక బావి ప్రమాదకరంగా ఉంది. భైరవునిబండ నుంచి అమ్మనబోలుకు వెళ్లే రోడ్డులో, శాలిగౌరారం నుంచి ఆకా రం మీదుగా కురుమర్తి వరకు ఉన్న రోడ్డులో, తుడిమిడి నుంచి చిత్తలూరు వెళ్లే రోడ్డులో కూడా ప్రమాదకరంగా బావులు ఉన్నాయి. రోడ్ల పక్కకు ఉన్న బావుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు లేనందున ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. పంచాయతీరాజ్ ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి ప్ర మాదాలు జరగకుండా బావుల వద్ద సైడ్‌వాల్స్ నిర్మించాలని, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పా టు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకర బావులను పూడ్చి వేయాలి



రోడ్ల వెంట ప్రమాదకరమైన మూల మలుపులతో పాటు పడావు పడిన బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్ల వెంట ఉన్న బావులకు సైడ్ వాల్స్ నిర్మించాలి. లేకుంటే వాటిని పూడ్చివేయాలి. మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

- అల్లి సైదులు,ఇటుకలపహాడ్

వైభవంగా అమ్మవార్లకు విశేష అభిషేకాలు


స్వామివారిని గరుడ వాహన సేవలో పాల్గొన్న భక్తులు

- నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులు

నల్లగొండకల్చరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రంలోని వీటీ కాలనీలోగల శ్రీదేవీ భూదేవీ సహిత వేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన ఆదివారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు మహంకాళీ పవన్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకస్వాములు సాయి శర్మ, మూర్తిచ భాస్వంతశర్మ, మురళీశర్మల వేద మంత్రోచ్చారణ మధ్య ఉదయం అరుణ మహాసౌరమంత్రం, సూర్య నమస్కారాలు, సూర్యారాధన, చండీహోమం వంటి పూజలను నిర్వహించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాహుకేతువుకు, సుబ్రహ్మణ్యస్వామి, శ్రీజ్ఞాన సరస్వతి, గాయత్రి, అన్నపూర్ణదేవి, దుర్గాదేవి, నారసింహస్వామికి విశేషంగా అభిషేకాలు చేశారు. సాయంత్రం గరుడ వాహనసేవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్య హాజరై సేవలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు కె.వీ. ఎన్. నర్సింహమూర్తి, అభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు మాజీ కౌన్సిలర్ రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, పారెపల్లి పురుషోత్తం, నూకల జయపాల్ రెడ్డి, మేడం ప్రభాకర్ మాట్లాడుతూ సోమవారం శ్రీదేవి, భూదేవీ సహిత వేంకటేశ్వర స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయంలో కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు. కాలనీ ప్రజలతో పాటు ఇతర కాలనీల కు చెందిన భక్తులు కల్యాణానికి హాజరవుతారని తెలిపారు. కల్యాణం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన తర్వాత భక్తులందరికీ అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గిరిజ, గోపాల్, గోపాలకృష్ణమూర్తి, చల్లా లింగారెడ్డి, విజయ్, భారతి, రాజ్యలక్ష్మి, రాజేశ్వరీ, అపర్ణ, నాగేశ్వర్‌రావు, గోవిందరెడ్డి, రామచంద్రయ్య, నాగార్జున, కృష్ణయ్య, నాగులపల్లి శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.


విశేష పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్

కట్టంగూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): విద్యా రంగ సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అన్నారు. కట్టంగూరులో ఆదివారం జరిగిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చాక మాట మారుస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, యశస్వీ, శ్రీనాథ్, జశ్వంత్, సిద్దు, చంటి, సాయి, తేజ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న నరేష్

జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

నల్లగొండ: నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఈనెల 19, 20వ తేదీలల్లో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్ కోరారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు. విద్యా వ్యతిరేక విధానాలపై గతేడాది జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఉద్యమాలను నెమరు వేసుకుంటూ సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ లోటుపాట్లను అధిగమించడం కోసం, భవిష్యత్తు కార్యాచరణ కోసం ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంచెం కావ్య, ముసుగు రవీందర్, కిరణ్, సాయి, స్పందన, సిరి, పావని, మున్నా, ప్రశాంత్ పాల్గొన్నారు.

మర్రిగూడలో 10 ఎంపీటీసీ స్థానాలు

మర్రిగూడ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. త్వరలో జరగబోయే మండల ప్రాదేశిక ఎన్నికల్లో భాగంగా వట్టిపల్లి, మర్రిగూడ, దామెరబీమనపల్లి, లెంకలపల్లి, శివన్నగూడ, ఖుదాభక్షపల్లి, రాంరెడ్డిపల్లి, యరగండ్లపల్లి, తిరుగండ్లపల్లి, నూతనంగా సరంపేట గ్రామాన్ని ఏర్పాటు చేశారు. వట్టిపల్లి ఎంపీటీసీ కింద రాజుపేటతండా, కొండూరు గ్రామాలను కలిపారు. ఖుదాభక్షపల్లి ఎంపీటీసీ కింద వెంకెపల్లి గ్రామాన్ని కలిపారు. యరగండ్లపల్లి ఎంపీటీసీకి అజలాపురం గ్రామాన్ని కలుపుతూ 10 ఎంపీటీసీ స్థానాలుగా చేశారు. మండలంలో 33,021 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 16,026 మంది పురుషులు, 16,995 మంది స్త్రీలు ఓటర్లు ఉన్నారు. గతంలో 11 ఎంపీటీసీలు ఉండగా అందులో నామాపురం, అంతంపేట ఎంపీటీసీ గ్రామాలు నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలంలో చేర్చారు. రెండు గ్రామాలతో గట్టుప్పల్‌లో 9 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నామాపురం ఎంపీటీసీ స్థానంలో ఉన్నటువంటి రెండు గ్రామాలైన కొట్టాల, మేటిచందాపురంను సరంపేటలో కలపడం వల్ల నూతనంగా సరంపేట 10వ ఎంపీటీసీ స్థానం ఏర్పడింది.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

శాలిగౌరారం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు తోట వినోద్‌కుమార్ కేంద్రమంత్రి బండి సంజయ్‌ను నల్లగొండలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయన వెంట పరమేష్ ఉన్నారు.


బండి సంజయ్‌ను కలిసిన వినోద్‌కుమార్

విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలి

- విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా గౌరవాధ్యక్షుడు ఆర్.విజయ్‌కుమార్

నల్లగొండ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా గౌరవాధ్యక్షుడు ఆర్.విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్‌లో ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి విద్య బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.వెంకులు, ప్రధాన కార్యదర్శి కె.రత్తయ్య, నాయకులు ఎండీ. ఖుర్షీద్ మియా, ఇందూరు సాగర్, పి.ఏడుకొండల్, బొమ్మడి నగేష్, నరసింహ, పవన్, వీరయ్య, పందుల సైదులు, డి.రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న విజయ్ కుమార్

గుర్తుకొస్తున్నాయి


పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): వారంతా కలిసి 10వ తరగతి చదువుకున్నారు. అనంతరం చదువుల నిమిత్తం కళాశాలల్లో చదువుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లారు. వ్యాపార, వాణిజ్య రం గాలతో పాటు ఉద్యోగ, ఉపాధిరంగాల్లో స్థిరపడి మళ్లీ 27 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసి ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్ 1997-98 10వ తరగతికి చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అందరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాడు చదువునేర్పిన పాఠశాలను చూడగానే వారికి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులు రాగానే వారిని సాదరంగా స్వాగతం పలి కారు. ఈ సందర్భగా నాటి గురువులు మాట్లాడుతూ 27 ఏళ్ల తర్వాత వి ద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తుచేసుకుని ఒకే వేదికపై కలిసి త మను ఆహ్వానించడం అభినందనీయమని, వారికి తమ ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. పూర్వవిద్యార్థులు నాటి గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నాంపల్లి: మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల 2011-12 విద్యా సంవత్సరం పూర్వవిద్యార్థులు ఆదివారం సాయి కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. వి ద్యార్థులు ఒకరికొకరు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలు వాలు, షీల్డులతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు తిరుమణి శేఖర్, పచ్చిపాల నర్సింహ, రవి, గాదపాక సైదులు, ఒంటెద్దు వెంకట్‌రెడ్డి, కర్నె యాదయ్య, తిరుమణి మోహన్, ఏకుల రమేష్, విద్యార్థులు వెంకట్‌రెడ్డి, రవి, శ్రీను, లక్ష్మీప్రసన్న, వసంత, అఫ్రీన్, వైష్ణవి, కృష్ణ, లక్ష్మణ్, ధనమ్మ పాల్గొన్నారు.


నాంపల్లి: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ శంకర్ రూ.లక్ష విరాళం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించనున్న సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణానికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ కొండూరు శంకర్‌గౌడ్ రూ.1,01,116ల విరాళాన్ని నిర్మాణ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సంద రాంబాబు, కట్ట రామలింగయ్య, తోటకూరి లింగయ్య, శివ, రత్నయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

మర్రిగూడ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): యోగాతో మానసిక ప్రశాంతత పొందవచ్చని యోగా గురువు సులేమాన్ అన్నారు. మండలంలోని ఎంజేఆర్ బీఈడీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యోగాతో ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. యోగాసనాలు ఎలా చేయాలనేది సూచించారు. ఎంజేఆర్ ప్రిన్సిపాల్ జబ్బార్, సలీం, రజాక్, కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుర్రంపోడు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): గుర్రంపోడు మండలంలోని గుర్రంపోడు, పోచంపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో సోమవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కనగల్ నుంచి వచ్చే 33కేవీ లైన్‌కి సంబంధించి విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
సోమవారం 10 ఫిబ్రవరి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442
యాదాద్రి : 1800 425 7106
సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర :60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.125	200	230
సూర్యాపేట	రూ.131	182	212
నల్లగొండ	రూ.140	194	220

ఉష్ణోగ్రత గరిష్ఠం 33.5 । కనిష్ఠం 19.2



ప్రత్యేక అలంకారంలో ఉత్సవమూర్తులు

కన్నుల పండువగా ఎదుర్కోలు

సింహవాహనంపై లక్ష్మీనృసింహుడు ›› పాతగుట్టలో వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట దేవస్థానం అనుబంధ ఆలయం పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. జగద్రక్షకుడు నారసింహుడు, జగన్మాత లక్ష్మీ అమ్మవారిని పరిణయమాడేందుకు ఎదుర్కోలు పర్వాలు ఆదివారం కన్నుల పండువగా సాగాయి. వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ పెళ్లి కుదుర్చుకునే ఒప్పందాన్ని, స్వామి అమ్మవారి పెళ్లి ముహూర్తాన్ని వేద పండితులు నిర్ణయించారు. స్వామి సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం వేద పారాయణాలు, మూలమంత్ర, మూర్తి మంత్ర, అనుష్ఠానంతో యోగానంద లక్ష్మీనారసింహుడిగా అలంకరించి సింహవాహనంపై తిరువీధుల్లో ఊరేగించారు.

- (ఆంధ్రజ్యోతి-భువనగిరి అర్బన్)



7



యాదగిరిగుట్టలో ఎదుర్కోలు నిర్వహిస్తున్న అర్చకులు



కౌన్ బనేగా.. ఎమ్మెల్సీ?

శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానాన్ని దక్కించుకునేందుకు ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి యూటీఎఫ్ మద్దతుతో మరోసారి బరిలో దిగితే, పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి టీపీఆర్టీయూ మద్దతుతో పోటీ చేస్తున్నారు. పీఆర్టీయూటీఎస్ మద్దతుతో పింగళి శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా పులి నరోత్తమ్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవగా, విశ్రాంత డీఈవో చంద్రమోహన్ మరో 13 మంది స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

- ›› ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఉపాధ్యాయ సంఘాలు
- ›› మరోసారి గెలవాలనే లక్ష్యంతో యూటీఎఫ్
- ›› పూర్వవైభవం కోసం పీఆర్టీయూ
- ›› బోణీ కొట్టాలని బీజేపీ ప్రయత్నం

నామినేషన్ల దాఖలు గడువు నేటితో ముగియనుంది. ఇంకా కొందరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేసే అవకాశం ఉంది. కీలక నేతలే పోటీలో ఉండటం, వీరంతా గెలుపుకోసం పోటాపోటీ వ్యూహాలు అమలు చేస్తుండటంతో ఎన్నిక ఆసక్తికరంగా మారింది.

శ్రమిస్తున్న అభ్యర్థులు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపుకోసం సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీపీఆర్టీయూ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి నరోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రధానంగా ఈ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన హైస్కూల్ ఉపాధ్యాయులతోపాటు, జూనియర్ లెక్చరర్లు, ఆశ్రమ, గురుకుల, కేజీబీవీ, ఆశ్రమ, భాషా పండిట్, వ్యాయామ ఉపాధ్యాయ, ఎయిడెడ్ స్కూళ్లల్లో పనిచేసే ఉపాధ్యాయుల మద్దతు సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉపాధ్యాయరంగ సమస్యలపై తాము ఇప్పటికే చేసిన పోరాటాలు, ఉద్యమాలు, సాధించిన విజయాలు, భవిష్యత్ కార్యాచరణ వివరిస్తూ కరపత్రాలు పంచుతున్నారు. క్షేత్రస్థాయి సంఘాలసభ్యులతో సమావేశాలు నిర్వహిస్తూ ఉధృతంగా ప్రచారం చేస్తున్నా రు. సోషల్ మీడియాలో విస్తృతస్థాయిలో పోస్టులు పెడుతూ ప్రచారం సాగిస్తున్నారు.

జిల్లాల వారీగా ఓటర్లు, పోలింగ్ స్టేషన్లు ఇలా..

ఉమ్మడి ఖమ్మం-వరంగల్-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 12జిల్లాల్లో 24,905 మంది ఉపాధ్యాయ ఓటర్లున్నారు. అయితే సోమవారం తుది జాబితా వెల్లడికానుంది. దీంతో కొన్ని ఓట్ల సంఖ్య పెరగనుంది. అత్యధికంగా హన్మకొండ జిల్లాలో 5,098 ఓట్లు ఉండగా రెండో స్థానంలో నల్లగొండ జిల్లాలో 4483 ఓట్లున్నాయి. మూడో స్థానంలో 3,955 ఓట్లతో ఖమ్మం జిల్లా ఉంది. అత్యంత తక్కువగా ఉన్న ఓట్లు సిద్దిపేట కేవలం 163 మాత్రమే ఓట్లు ఉన్నాయి.

ఇంకా రాని కాంగ్రెస్ నిర్ణయం

ఎమ్మెల్సీ ఎన్నికలో ఇప్పటివరకు బీజేపీ మాత్రమే తన అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. పీసీసీ అధికార

- మిగతా 7వ పేజీలో.

జిల్లా	పోలింగ్ బూత్‌లు	ఓటర్లు
సిద్దిపేట	4	163
జనగామ	12	221
హన్మకొండ	15	5098
వరంగల్	13	2225
మహబూబాబాద్	16	1618
భూపాలపల్లి	7	323
ములుగు	9	612
భద్రాద్రి	23	1949
ఖమ్మం	24	3955
యాదాద్రి	17	921
సూర్యాపేట	23	2637
నల్లగొండ	37	4483
మొత్తం	200	24905

నేటితో ముగియనున్న గడువు

నల్లగొండ- ఖమ్మం- వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్లు వేసేందుకు నేటి(సోమవారం)తో గడువు ముగియనుంది. ఈ స్థానానికి ఇప్పటికే 13మంది అభ్యర్థులు 19 నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం పీఆర్టీయూ బలపర్చిన శ్రీపాల్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి నరోత్తమ్‌రెడ్డి ర్యాలీలు నిర్వహించి నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. వీరితోపాటు సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, పీసీసీ అధికారిక ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు.

బీజేపీలో పార్టీ జిల్లా అధ్యక్షుడి నియామకంపై దుమారం కొనసాగుతోంది. పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఎన్నికపై అధిష్ఠానం పునఃసమీక్షించాలనే డిమాండ్‌తో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ అధిష్ఠానమే నిర్ణయించిన నిబంధనలను తుంగలో తొక్కి వర్షిత్‌కి రెండోసారి అధ్యక్ష పదవి ఎలా ఇస్తారని అసమ్మతివర్గనాయకులు నిలదీస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)



కాషాయ పార్టీలో అసమ్మతి రగడ

- ›› జిల్లా అధ్యక్షుడి నియామకంపై ఆగని నిరసనలు
- ›› వర్షిత్ నియామకంపై పునఃసమీక్షించే వరకూ ఆందోళనలుంటాయని హెచ్చరిక

ఈ నెలలో జరిగే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పార్టీ అధిష్ఠాన ముఖ్యులంతా సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూ తలమునకలై ఉంటే మరోవైపున జిల్లా అధ్యక్షుడి నియామకంపై అసంతృప్తివర్గం నిరసన కార్యక్రమాలు ఉధృతం చేసింది. ఆదివారం నల్లగొండలో ఎమ్మెల్సీ ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై నిర్వహించిన వర్క్‌షాప్‌నకు కేంద్రమంత్రి బండి సంజయ్ హాజరైన సందర్భంలో పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట అసమ్మతినాయకులు నల్లకండువాలు, ప్లకార్డులతో బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం పార్టీలో అంతర్గతంగా చర్చనీయాంశంగా మారింది.

వర్షిత్‌రెడ్డి నియామకంపై..

బీజేపీ అధిష్ఠానం స్పష్టంగా విధించిన సంస్థాగత నిబంధనలకు విరుద్ధంగా రెండు పర్యాయాలు నాగం వర్షిత్‌రెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా నియమించడంపై పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఏడాది క్రితం పార్టీలో...

- మిగతా 8వ పేజీలో...

నాగం వర్షిత్‌రెడ్డి

నియామకాన్ని పునఃసమీక్షించాలి

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారు ప్రసాద్

కేంద్ర మంత్రి సంజయ్ ఉన్న సమయంలోనే నిరసన



బీజేపీ కార్యాలయంలో వర్షిత్‌రెడ్డికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బండారు ప్రసాద్, నాయకులు

నల్లగొండ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నాగం వర్షిత్‌రెడ్డి నియామకాన్ని పునఃసమీక్షించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారు ప్రసాద్ డిమాండ్‌చేశారు. ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ హాజరైన సమయంలో వర్షిత్‌రెడ్డి నియామకాన్ని నిరసిస్తూ ప్లకార్డులు, నల్ల కండువాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడి ఎంపిక విషయంలో జాతీయ పార్టీ సూచించిన నియమ నిబంధనలను తుంగలో తొక్కారన్నారు. కొంతమంది జిల్లా నాయకులు హైదరాబాద్‌లో లాబీయింగ్ చేసి ఈ నియామకాన్ని దొడ్డిదారిన జరిగేలా చూశారన్నారు. జిల్లా అధ్యక్షుడికి వయో పరిమితి ఉందా? లేదా? అని ప్రశ్నించారు. జిల్లాకు రెండుసార్లు అధ్యక్షుడిగా నియమితులైన వర్షిత్ రెడ్డికి పార్టీలో బూత్‌స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఏదైనా పదవిలో పనిచేసిన అనుభవం ఉందా? అని ప్రశ్నించారు. ఎలాంటి అనుభవంలేని వ్యక్తిని రెండుసార్లు జిల్లా అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారన్నారు. అధ్యక్ష పదవికి ఎన్నికైన వ్యక్తికి 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలని, రెండుసార్లు క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. జిల్లాలో పార్టీని భక్షిస్తారా లేక రక్షిస్తారో? నిర్ణయించుకోవాలన్నారు. వర్షిత్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలతో జిల్లాలో పార్టీకి నష్టం వాటిల్లుతోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పోతెపాక సాంబయ్య, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, రావిరాల వెంకటేష్, దాసరి సాయి, వంగూరి రాఖీ, పెరిక మణికుమార్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అభ్యర్థులు కరువు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



జిల్లాకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

నల్లగొండ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని, బీఆర్ఎస్ పోటీలో లేకుండా పోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వచ్చే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకైన నరోత్తమ్‌రెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటువేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థులు గెలవబోతున్నారని తెలిపారు. ఏ ఒక్క హామీని నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వృథా అన్నారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఢిల్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయని ఆరోపించారు. ఓట్ల కోసం వస్తే ఇచ్చి న హామీలు ఏమయ్యాయి అని నిలదీయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని, ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయని ఆరోపించారు. రెండు పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే బీఆర్ఎస్ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. 2023 మార్చిలో రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని, నిరుద్యోగ భృతి రూ.4వేలు ఇస్తామని చెప్పి 14 నెలలు అయిందని, అయినా ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. తొలి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రతీ మహిళకు స్కూటీ ఇస్తామని చెప్పారని, విద్యార్థులకు రూ.5లక్షల భరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆఖరికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్ము ఇవ్వకుండా నెలల తరబడి తిప్పుతున్నారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గొంగిడి మనోహర్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, కంకణాల నివేదిత రెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి పాల్గొన్నారు.

24 పేజీల బుక్‌లెట్.. సీక్రెట్ కోడ్

● పదో తరగతి పరీక్షల నిర్వహణలో మార్పులు తెచ్చిన విద్యాశాఖ



భువనగిరి టౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల నిర్వహణలో సమూల మార్పులకు విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నూతన సంస్కరణలు కఠినంగా అమలైతే పరీక్షా పత్రాల లీకేజీ సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుంది. అలాగే పరీక్ష మధ్యలో అదనపు సమాధానపత్రం అడిగే ఇబ్బంది విద్యార్థులకు తప్పనుంది. అలాగే ఈ సంవత్సరంనుంచే గ్రేడింగ్ బదులు మార్కులు అమల్లోకి రానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి వార్షిక పరీక్షలకు ఉమ్మడి జిల్లా నుంచి 44,530 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

పకడ్బందీ చర్యలు

ప్రశ్నాపత్రాల లీకేజీ విద్యార్థులకు, ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోంది. రాష్ట్రంలోని ఏ మారుమూల ప్రాంతంలో ప్రశ్నపత్రం లీకేజీ అయినా క్షణాల్లో సోషల్ మీడియా ద్వారా రాష్ట్రమంతటా వైరల్ అవుతోంది. దీంతో పరీక్షల నిర్వహణ అప్రతిష్టపాలవుతూ ప్రశ్నాపత్రం లీకైన పరీక్షలు వాయిదా వేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. అంతిమంగా పరీక్షలకోసం కష్టపడి చదివిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీ నియంత్రణకు విద్యాశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. ప్రశ్నాపత్రం లీకేజీ జరిగితే ఎక్కడి నుంచి జరిగింది. తెలుసుకునేలా ప్రశ్నాపత్రాలపై సీక్రెట్ సెక్యూరిటీ కోడ్ ముద్రించనున్నారు. ప్రశ్నాపత్రాన్ని జీరాక్స్ తీసినప్పటికీ, సోషల్ మీడియాలో వైరల్ అయినా ప్రశ్నాపత్రంలో ఉండే సీక్రెట్ కోడ్‌ను స్కాన్ చేసిన...

- మిగతా 7 వ పేజీలో...



కాషాయధ్వజాన్ని ఊపి గ్రామోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఈవో సిరికొండ నవీన్‌కుమార్

6

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలు

పరిసమాప్తం

గ్రామోత్సవంతో ముగిసిన వేడుకలు

ఆధ్యాత్మిక సంద్రంలో ఓలలాడించిన నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. గ్రామోత్సవంతో ఆదివారం వేడుకలు ముగిశాయి. పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో గజవాహనంపై ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి అమ్మవారి ఆలయం నుంచి ఎల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

ఒకే ప్రాంతం.. ఒకే తీరు చోరీ

- ● రెండేళ్లకోసారి బస్సులో నుంచి నగదు బ్యాగులు మాయం
- ● నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి శివారు పూజిత హోటల్ వద్ద ఘటన

6

మోదీ నాయకత్వంలోనే అభివృద్ధి



త్రిపురారంలో స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

త్రిపురారం ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోనే దేశ రాజధాని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు రెమడాల రమేష్ అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఆదివారం ఆ పార్టీ నాయకులు త్రిపురారం మండల కేంద్రంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఢిల్లీలో 27 ఏళ్ల తర్వాత బీజేపీకి తిరుగులేని మెజార్టీ వచ్చిందన్నారు. కేంద్రంలో బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఢిల్లీలో విజయానికి ఉపయోగపడిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కిలారి సైదులు, సిద్ధాంతి కృష్ణ, మేకల రామకృష్ణ, పొనుగోటి హరీష్, ఊర్దండు రామకృష్ణ, మేకల మధు, మహేష్, సోమయ్య, హుస్సేన్, వసంత్, లోకేష్, శంకర్, వెంకట్, నాగరాజు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి విజయాన్ని అందించింది

మిర్యాలగూడటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధే పార్టీని విజయపథాన నడిపిస్తోందని బీజేపీ ఇండస్ట్రియల్ సెల్ జిల్లా కన్వీనర్ తల్లం అశోక్ అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ పరిపాలనలో దేశం అన్నిరంగాల్లో పురోగతి సాధిస్తుందని అన్నారు. పార్టీకి ఘన విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జరగను న్న అన్ని ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న వర్కర్స్ యూనియన్ నాయకులు

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పారాబాయిల్డ్, రైస్, దాల్, ఆయిల్ మిల్ వర్కర్స్ యూనియన్ సంఘం గౌరవ అధ్యక్షుడు ముక్కెర అంజిబాబు డిమాండ్ చేశారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం ఆయన కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ మిల్లు వర్కర్లు చాలీచాలని వేతనాలతో, అరకొర వసతుల నడుమ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దినసరి కూలీ పెంచాలని, కార్మికులకు ప్ర మాద బీమా వర్తింపజేయాలన్నారు. సెలవు రోజుల్లో విధులకు హాజరైన వర్కర్లకు అదనపు రుసుం చెల్లించాలన్నారు. అన్ని మిల్లుల్లో రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ స్థానిక కార్మికులను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు పానుగోటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, సుమన్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, వెంకట్‌రెడ్డి, నాగేందర్, సైదులు, మోహన్‌రెడ్డి, కనకయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవ ట్రస్ట్ సేవలు అభినందనీయం



సత్యసాయి సేవ ట్రస్ట్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): శ్రీ సత్యసాయి సేవ ట్రస్ట్ సేవలు అభినంధనీయమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని వద్దిపట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం శ్రీ సత్యసాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంబించి మాట్లాడారు. పీఏపల్లి మండలంలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేదలకు ఉచితంగా సేవలు అందిస్తున్న శ్రీ సత్యసాయి సేవ సంస్థ వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యే బాలునాయక్‌ను ట్రస్టు సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్యయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి, బొడియానాయక్, డాక్టర్ వెంకట్‌రెడ్డి, రమేష్‌నాయక్, ఆంజనేయులు, గురవయ్య, శ్రీ సత్యసాయి సేవ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రావు, సేవాదళ్ వాసుదేవరావు, లక్ష్మీనారాయణ, కృష్ణకుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి గోవర్ధనాచారి అన్నారు. పట్టణంలోని బీసీ భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంప్యూటరీకరణతో కులవృత్తులకు ఆదరణ తగ్గిన నేపథ్యంలో కార్పెంటర్లు, స్వర్ణకారులు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇనుగుర్తి గోవర్ధనాచారిని సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం మండ ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు శిరసనగండ్ల ఈశ్వరాచారి, నాయకులు కొండోజు జనార్ధనాచారి, శ్రీనివాసాచారి, ఉపేంద్రచారి, పెద్దయ్య, రమేష్, ఏడుకొండలు, నరేంద్రచారి, యాదగిరి, వెంటాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుర్రంపోడు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): గుర్రంపోడు మండలంలోని గుర్రంపోడు, పోచంపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో సోమవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కనగల్ నుంచి వచ్చే 33కేవీ లైన్‌కి సంబంధించి విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

పార్కింగ్ పరేషాన్

» రోడ్డుపైనే వాహనాలతో ఇబ్బందులు
» నిబంధనలు పాటించని వాహనదారులు



నిడమనూరులో బ్యాంకుల వద్ద రోడ్డుపైనే నిలిపిన వాహనాలు.

నిడమనూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలో పలుచోట్ల పార్కింగ్ సమస్య ఎదురవుతోంది. రోడ్లపైనే వాహనాలు అడ్డగోలుగా నిలిపివేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, విద్యార్థులు, యువత తమ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి నిత్యం వస్తుంటారు. వాణిస్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులకు పలు పనుల కోసం రాకపోకలు నిర్వహిస్తుంటారు. దీంతో రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతోంది. నిడమనూరులో ముఖ్యంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు, సహకార బ్యాంకు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు వంటి ప్రధాన బ్యాంకులతో పాటు వెనిగండ్ల సొసైటీ కూడా ప్రధాన రోడ్డులోనే ఉన్నాయి. దీంతో బ్యాంకుల ఎదుట నిత్యం ఎంతో రద్దీగా ఉంటుంది. ప్రజలు, రైతులు, సమభావన మహిళలు లావాదేవీల కోసం బ్యాంకులకు వస్తుంటారు. కానీ బ్యాంకుల వద్ద సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో వాహనదారులు తమ వాహనాలను రోడ్డు మీదనే పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి. వ్యాపార సముదాయాలకు వెళ్లే వినియోగదారులు కూడా సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో తమ వాహనాలను రహదారిపైనే నిలుపుతున్నారు. వాహనాలను ఎక్కడబడితే అక్కడ ఇష్టారాజ్యంగా నిలిపివేస్తుండటంతో ముఖ్యంగా వ్యాపార సముదాయాలు, బ్యాంకుల వద్ద రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ట్రాఫిక్ నిబంధనలు, వాహనాల పార్కింగ్‌పై పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నా వాహనదారులు ఏ మాత్రం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల అస్తవ్యస్తమైన పార్కింగ్ కారణంగా పలు చోట్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అధికారులు, పోలీసులు తగిన చర్యలు తీసుకొని ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారుకు అవగాహన కలిగించడంతో పాటు మండల కేంద్రంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు పేర్కొంటున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. వాహనాలను ఎక్కడ బడితే అక్కడ నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు పాటించని వాహనాలకు జరిమానాలు విధిస్తున్నాం. పార్కింగ్ సమస్య కారణంగా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- గోపాల్‌రావు, ఎస్ఐ

పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో వాహనదారులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారు. వ్యాపార సంస్థలు, బ్యాంకుల వద్ద రోడ్డుపై నే నిలుపుతున్న వాహనాలతో ఇబ్బందులు వస్తున్నాయి. తగిన చర్యలు తీసుకొని పార్కింగ్ స్థలం ఏర్పాటు చేస్తే ఇబ్బంది ఉండదు.

- పున్నా శంకర్, నిడమనూరు.

ఇసుక అక్రమంగా
తరలిస్తే చర్యలు : సీఐ

దేవరకొండ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మండలంలోని తాటికోలు, మైనంపల్లి, ముదిగొండ వాగుల నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని దేవరకొండ సీఐ నర్సింహులు హెచ్చరించారు. ఆదివారం దేవరకొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వాగుల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని అన్నారు. వాహనదారులు పోలీస్‌శాఖ సూచించిన నిబంధనలు పాటించాలని సూచించారు. దేవరకొండ మీనాక్షిసెంటర్, కొండభీమనపల్లి, పెద్దదర్గా, పోలీస్‌స్టేషన్ ఎదుట రోడ్డు ప్రమాదాలు జరగకుండా స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పట్టణంలో తరచూ దొంగతనాలు జరుగుతున్నందున పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పెట్రోల్ బంక్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

చింతపల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పెట్రోల్ బంకు నిర్వాహకులు నిబంధనలు పాటించాలని పౌర సరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. చింతపల్లి మండలంలోని సాగర్-హైదరాబాద్ సమీపంలోని పలు పెట్రోల్ బంకులను ఆదివారం ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకాల్లో మోసంతో పాటు వాహన చోదకుల కోసం మరుగుదొడ్ల నిర్వహణ శుభ్రంగా ఉంచాలని సూచించారు. నిర్వాహకులు నోస్టాక్ బోర్డు పెట్టకుండా పెట్రోల్ నిల్వలు ఏర్పాటు చేసుకోవాలని, వాహనదారులకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

చింతపల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితం కావడం తగదన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం మాజీ సీఎం కేసీఆర్ కృషి అమోఘమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పోరాడాలన్నారు.

యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి



నియామకపత్రాలు అందజేస్తున్న యాదవ మహాసభ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగి ఐక్యమత్యంగా ఉండాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ అన్నారు. మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద ఆదివారం పీఏపల్లి, గుడిపల్లి మండలాల యాదవుల ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉన్న యాదవ సోదరులు బరిలో నిలిచి రాజకీయంగా ఎదగాలని అకాంక్షించారు. యాదవులు ఐక్యతగా ఉన్నపుడే యాదవ జాతి అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం ఉమ్మడి మండలాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. పీఏపల్లి మండల అధ్యక్షుడిగా వీరబోయన ఎల్లయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శిగా రాయనబోయిన శ్రీనివాస్, గుడిపల్లి మండల అధ్యక్షుడిగా బూరం గురవయ్య, కార్యదర్శి పోలె వెంకన్నను ఎన్నుకున్నారు. సమావేశంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు నరసింహ యాదవ్, గోవర్ధన్ యాదవ్, సత్తయ్య యాదవ్, వెంకటయ్యయాదవ్, పరమేష్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, కొండల్ యాదవ్, వెంకటయ్య, గోవింద్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం



దామచర్లలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్

దామరచర్ల, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్రనాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాటు బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. కేజీబీవీలోని విద్యార్థినులకు మెనూ ఖచ్చితంగా పాటించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యను కాషాయికరణ చేయడానికి పూనుకుందని, అందులో భాగంగానే నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తుందన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం నాయకులు శ్రీకాంత్, వీరన్న, జగన్, సైదానాయక్, న్యూమాన్, అఖిల్, బన్ని, కిరణ్, సంపత్‌కుమార్, మణి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతాం

పెద్దవూర: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించేంతవరకు ప్రభుత్వంపై పోరాడుతామని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరె రమేష్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభకు వారు హాజరై మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిలను చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ నెల 19, 20 తేదీల్లో నల్లగొండలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ 45వ జిల్లా మహాసభకు అధికంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జటావత్ చరణ్, ఖమ్మంపాటి సాయికుమార్, వర్షిత్, అంజి, రమేష్, నందిని, శృతి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి



బ్రహ్మోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): డిండి మండలం దాసరి నెమలిపూర్ గ్రామంలోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి బ్రహోత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మార్చి 2 నుంచి 6వ తేదీ వరకు శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ బ్రహోత్సవాలను నిర్వహించేందుకు ఆలయకమిటీ నిర్వాహకులు సన్నాహాలు చేపట్టారు. బ్రహ్మోత్సవాలను ఆనందోత్సవాలతో, కన్నులపండువగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కమళ్ల వెంకటయ్య గౌడ్, నాయకులు మారేపాకల అరుణ సురేష్‌గౌడ్, మల్లారెడ్డి, ఆలయకమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రేణుకాఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల వెంకటేశ్వరనగర్ కాలనీలో రేణుకాఎల్లమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని అన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఆలయ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం గణపతి ప్రార్ధన, భూతల యాగశాల, విఘ్నేశ్వర పుణ్య హవచనం, పంచగణ్య ఆరాధన ప్రాశసనం, అఖండ దీపారాధన వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ధనిష్ఠ దంపతులు, బీఆర్ఎ స్ నాయకులు కేసాని లింగారెడ్డి, తులసీరాం, సత్యం, వడ్త్య బాలు, జవహర్‌లాల్, వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.

అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం



గుర్రంపోడులోని నవోదయ పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న అప్పటి విద్యార్థులు

గుర్రంపోడు, పెద్దవూర, చింతపల్లి, పెద్దవూర, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): గుర్రంపోడులో నవోదయ ఉన్నత పాఠశాల 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఆనాటి తమ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నేడు ఉన్నత చదువులు చేసుకొని వ్యాపార వాణిజ్య, సాఫ్ట్‌వేర్ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు తమతో వ్యవహరించిన సందర్భాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో నవోదయ హైస్కూల్ కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పన్నాల గోపాల్, మల్లికార్జున్, వలిశెట్టి సత్యం, రావుల వెంకటనారాయణ, జ్యోతి, ఉమాదేవి, నేహ, స్వప్న, ఆనంద్, రాజారెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, జహంగీర్ ఉన్నారు.

● పెద్దవూర మండలంలోని నాగార్జున ఉన్నతపాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు కొండమల్లేపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఒకరినొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని, తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆహ్లాదంగా గడిపారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాటి హెచ్ఎం కూన్‌రెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యాయులు గుంటుక రామాంజిరెడ్డి, ఇరుమాది శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, శేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వినోద్‌కుమార్, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● చింతపల్లి మండలంలోని కుర్మేడ్ జడ్పీహెచ్ఎస్ 2000-01 పదో తరగతికి చెందిన విద్యార్థులు సిల్వర్‌జూబ్లీ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం లక్ష్మణ్ రావు, బ్రహ్మాచారి, దశరథ, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు చిక్కుడు వెంకటేష్, అయోధ్య జంగయ్య, శ్రీరాములు, గిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● పెద్దవూర మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో 1992-93 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు 32 సంవత్సరాల తర్వాత కలిశారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వంగాల కృష్ణారెడ్డి, వడపల్లి నర్సిరెడ్డి, సీతారామశర్మ, సీతాకల్యాణి, సుజాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ పనిచేస్తున్న తేరా రజనీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పాఠశాలకు రూ.20వేల విలువైన సౌండ్ సిస్టం, ప్రస్తుత హెచ్ఎం, ఎంఈవో తరి రాముకు అందచేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10వేల పారితోషికం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు ఇరుమాది పాపిరెడ్డి, నడ్డి ఆంజనేయులు, ఇరుమాది శ్రీనివాస్‌రెడ్డి, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, జానపాటి శ్రీనివాస్, భీమ్లానాయక్, కవిత, పుష్పలత, రజిత, విజయ పాల్గొన్నారు.



పెద్దవూరలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్న విద్యార్థులు

కాషాయ పార్టీలో అసమ్మతి రగడ

(5వ పేజీ తరువాయి)



బీజేపీ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు

అంతవరకు ఎ లాంటి క్రియాశీలక సభ్యత్వం లేకపోయి నా, పార్టీలో బూత్‌స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ఎలాం టి పదవి నిర్వహించకపోయినా వర్షిత్‌రెడ్డిని నేరుగా జిల్లా అ ధ్యక్షుడిగా నియమించారని చెబుతున్నా రు. తాజాగా సంస్థాగత ఎన్నికల్లోనూ పార్టీ జిల్లా అధ్యక్ష నియామకానికి రెండుసార్లు క్రి యాశీలక సభ్యత్వంతోపాటు 45 ఏళ్ల పైబడి ఉండాలనే నిబంధన విధించారని, ఈ ని బంధనకూ విరుద్ధంగానే వర్షిత్‌ని ఎంపిక చేశారని ఆరోపిస్తున్నారు. పార్టీకి సుదీర్ఘకాలం గా తాము సేవలందించామని, అధ్యక్ష ఎన్నిక సందర్భంగా పార్టీ కీలక నిర్ణయం తీసుకు నే సందర్భంలో కనీసం తమని సంప్రదించకుండా ఏకపక్షంగా నియామకం ఎలా చే స్తుందని అసమ్మతివర్గ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అధిష్ఠానంలో కీలకమైన వ్యక్తులకు జిల్లా పార్టీలో జరుగుతున్న ఇబ్బందులు, వర్షిత్‌రెడ్డిని వ్యతిరేకించడానికి గల కారణాలను తెలియజేసినా, సదరు నేతలు అధిష్ఠాన ముఖ్యులకు ఇక్కడి సమస్యలను సరిగ్గా తెలియజేయలేకపోయారని, అందువల్లే ఈ నియామకం జరిగిందని చెబుతున్నారు.

మొదటి నుంచి నిరసన

వర్షిత్‌రెడ్డి నియామకంపై మొదటిరోజు నుంచి తాము నిరసన వ్యక్తం చేస్తున్నా అధిష్ఠానం పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామకంపై పునఃసమీక్ష జరిపే వరకూ తమ నిరసన కొనసాగుతుందని పేర్కొంటున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరయ్యే కార్యక్రమం సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తేనయినా అధిష్ఠానానికి కనువిప్పు కలుగుతందనే విశ్వాసంతో ఆదివారం నిరసన తెలిపినట్లు వెల్లడించారు. నిరసన వ్యక్తం చేసిన వారే కాకుండా జిల్లావ్యాప్తంగా కీలకమైన బాధ్యతల్లో ఉన్నవారంతా ఈ నియామకాన్ని వ్యతిరేకిస్తున్నారని, దీనిపై పార్టీ ముఖ్యనేతలు అభిప్రాయసేకరణ చేపట్టాలని కోరుతున్నారు. సంస్థాగత ఎన్నికల్లో పార్టీ అధ్యక్ష పదవికి వర్షిత్‌రెడ్డితోపాటు దరఖాస్తు చేసుకున్న బండారు ప్రసాద్ నేతృత్వంలో నిరసనలు కొనసాగుతున్నాయి. అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న మాదగోని శ్రీనివాస్‌గౌడ్, దోనూరి వీరారెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, కడగంచ రమేష్, పిల్లి రామరాజుయాదవ్, తూటుపల్లి రవీందర్, వంగూరి రాఖీ, పోతేపాక సాంబయ్య ఆదివారం జరిగిన వర్క్‌షాప్‌కు సైతం హాజరవలేదు. ఏదేమైనా అధిష్ఠాన ముఖ్యులు స్పందించి నల్లగొండ పార్టీలో చెలరేగిన అసంతృప్తిని సద్దుమణిచేందుకు చర్యలు తీసుకోవాలని పరిస్థితి ఇలాగే కొనసాగితే ముున్ముందు పార్టీకి ఇబ్బందికరంగా మారే ప్రమాదముందని పార్టీ నాయకులు ఆంధ్రజ్యోతితో పేర్కొన్నారు.